teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 409 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 22 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రిమాండ్ మరోసారి పొడిగింపు



న్యూ ఢిల్లీ, జూన్ 21 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జ్యుడిషియల్ రిమాండ్ను పొడిగిస్తూ శుక్రవారం రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును వెలువరించింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కస్టడీని కోర్టు మరోసారి పొడిగించింది. సీబీఐ కేసులో జులై 7 వరకు జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది.




## కేయూలో కొలిక్కిరాని

# పీహెచ్‌డీ సీట్ల భర్తీ

**భర్తీకి ప్రభుత్వం సానుకూలం.. సాకులతో వర్సిటీ అధికారులు**

**త్రీ మెన్ కమిటీతో విచారణలో వెలుగుచూసిన వాస్తవాలు**

**అర్హులైన వారి అడ్మిషన్లకు ఆదేశాలు.. కానరాని అమలు**

**న్యాయం చేయకపోతే ఉద్యమిస్తాం : అభ్యర్థులు**

కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్డీ లొల్లి మళ్లీ మొదలైంది. కేటగిరీ-1, కేటగిరీ-2 లో కొన్ని సీట్లను అమ్ముకుని అనర్హులను కేటాయించారంటూ గతేడాది విద్యార్థి సంఘాల నేతలు ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. దాదాపు 34 రోజుల పాటు వర్సిటీ ఆందోళనలతో అట్టుడుకగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పీహెచ్‌డీ అడ్మిషన్లపై త్రీ మెన్ కమిటీతో విచారణ జరిపించి, అక్రమాలు నిజమేనని తేల్చింది.

హన్మకొండ కేయూ, జూన్ 21 (తీన్మార్ న్యూస్): ఆ తర్వాత కేటగిరీ-1, కేటగిరీ-2లో వెంటనే అర్హులైన అభ్యర్థులకు అడ్మిషన్ కల్పించాల్సిందిగా ఆదేశాలు ఇచ్చినా, వర్సిటీ అధికారులు మాత్రం ఇంతవరకు ఆ ప్రక్రియను పూర్తి చేయడం లేదు. దీంతో సోమవారం కేయూ రిజిస్ట్రార్ ఛాంబర్‌లో పలువురు అభ్యర్థులు, విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయకపోతే

మిగతా 2 లో



# రైతు రుణమాఫీపై భేటి ఐన రాష్ట్రం క్యాబినెట్

**ఆగస్ట్ 15 లోపే రైతులందరికీ రుణ మాఫీ అమలు.. స్పష్టం చేసిన రాష్ట్ర క్యాబినెట్**



హైదరాబాద్, జూన్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రైతు రుణమాఫీపై రాష్ట్రం క్యాబినెట్ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం భేటి అయ్యింది. ఈ సమావేశంలో రూ.2లక్షల రుణమాఫీపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ముందుగా ప్రకటించినట్లుగానే 2024 ఆగస్ట్ 15 లోపే రైతులందరికీ రుణ మాఫీ అమలు చేస్తామని క్యాబినెట్ స్పష్టం చేసింది. ఒకే విడతలో రూ.2లక్షల రుణ మాఫీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. 2023 డిసెంబర్ 9 కంటే ముందు తీసుకున్న పంట రుణాలను మాఫీ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.



## కాంగ్రెస్ లో చేరిన కారు పార్టీ సీనియర్ నేత

**బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చిన పోచారం శ్రీనివాస్‌రెడ్డి**

హైదరాబాద్, జూన్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్‌లో సీనియర్ నేతగా ఉన్న శ్రీనివాస్‌రెడ్డి తనయుడు భాస్కర్‌రెడ్డితో కాంగ్రెస్ లోకి చేరడంతో బీఆర్ఎస్ కు పెద్ద షాక్ తగిలింది. శుక్రవారం ఉదయం పోచారం ఇంటికి రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ వెళ్లారు. వీరిద్దరు పోచారంతో భేటీ అయ్యారు. అనంతరం పోచారం నివాసానికి కాంగ్రెస్ ఎంపీ బలరాం నాయక్, కాంగ్రెస్ నేతలు చేరుకున్నారు. ఈ క్రమంలో తాజా రాజకీయాలపై చర్చ జరిగింది. అలాగే పోచారంను సీఎం రేవంత్ కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డిని కండువా కప్పి పార్టీలోకి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. పోచారం

మిగతా 2 లో

## గ్రూప్-2 అభ్యర్థులకు ఉచిత ఆన్‌లైన్ గ్రాండ్ టెస్టులు

**వారంలో రెండు రోజులు గ్రాండ్ టెస్టులు**

**బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న టెస్టులు**



తెలంగాణ బ్యూరో, జూన్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ గ్రూప్-2 అభ్యర్థులకు పరీక్షకు ముందు ప్రభుత్వం బంపర్ ఆఫర్ ఇచ్చింది. గ్రూప్-2 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆన్‌లైన్ గ్రాండ్ టెస్టులు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఆసక్తి

మిగతా 2 లో

## సింగరేణిని ప్రైవేటీకరించేందుకు

# బీజేపీ కుట్ర

**కుట్రలో భాగంగానే బొగ్గు గనుల వేలం**

**తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష**

**అధికారంలో ఉన్నన్ని రోజులూ గనుల వేలాన్ని అడ్డుకున్నాం**

**మళ్లీ మేం అధికారంలోకి వస్తాం.. రద్దు చేస్తాం**

**గనుల వేలంపై సంచలన ఆరోపణలు చేసిన కేటీఆర్**



హైదరాబాద్, జూన్ 21 (తీన్మార్ న్యూస్): సింగరేణిని ప్రైవేటీకరించేందుకు బీజేపీ కుట్ర చేస్తున్నదని, ఆ పార్టీకి కాంగ్రెస్ సహకరిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ కుట్రలో భాగంగానే బొగ్గు గనులను డైరెక్ట్‌గా సింగరేణికి కేటాయించకుండా వేలం వేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 8, బీజేపీకి 8 ఎంపీ సీట్లు ఇస్తే ఆ రెండు పార్టీలు కలిసి సింగరేణి ప్రైవేటీకరణకు కుట్ర చేస్తున్నాయి. బీఆర్ఎస్ ను 16 ఎంపీ సీట్లలో గెలిపించి ఉంటే

మిగతా 2 లో




## సింగరేణి సంస్థకు నష్టం వాటిల్లకుండా చూస్తా

**తెలంగాణ బిడ్డగా అది తన బాధ్యత**

**కేంద్ర గనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్ లో ప్రారంభమైన బొగ్గుగనుల వేలం**

హైదరాబాద్, జూన్ 21 (తీన్మార్ న్యూస్): సింగరేణి సంస్థకు నష్టం వాటిల్లకుండా చూస్తానని, తెలంగాణ బిడ్డగా అది తన బాధ్యత అని కేంద్ర గనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లో బొగ్గుగనుల వేలాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పిన అంశాలను పరిశీలిస్తామని, సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు నష్టం రాకుండా చూస్తానని అన్నారు. ఆదాయం కోసమే బొగ్గుగనుల వేలం వేయడం లేదని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను దృష్టిలో

మిగతా 2 లో



## జులై 17 నుంచి 31 వరకు డీఎస్సీ పరీక్ష

తెలంగాణ బ్యూరో, జూన్ 21 (తీన్మార్ న్యూస్): డీఎస్సీ దరఖాస్తుల స్వీకరణ గురువారంతో ( జూన్ 20) ముగిసింది. మొత్తంగా 2 లక్షల 80 వేల దరఖాస్తులొచ్చాయి. గతంలో వచ్చిన దరఖాస్తులకు అదనంగా మరో లక్షమంది కొత్తగా దరఖాస్తు చేసేకున్నారని విద్యాశాఖాధికారులు ప్రకటించారు. జులై 17 నుంచి 31 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. వాస్తవానికి ఏప్రిల్ 4 వతేదీతో దరఖాస్తుల గడువు ముగిసింది. అయితే డీఎస్సీకి

మిగతా 2 లో



## సచివాలయంలో ప్రారంభమైన రెండు మహిళా శక్తి క్యాంటీన్లు

**20 రోజుల్లో జిల్లా ఆస్పత్రుల్లో మహిళా శక్తి కాంటీన్లు**

**నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మంత్రి సీతక్క సూచనలు**

## టీబీజేపీ చీఫ్ పదవిపై ఈటెల కీలక వాఖ్యలు



కుత్బుల్లాపూర్, జూన్ 21 (తీన్మార్ న్యూస్): బీజేపీలో స్టేట్ చీఫ్ మార్పు వార్తలు వస్తున్న వేళ మల్కాజ్‌గిరి ఎంపీ, స్టేట్ చీఫ్ రేసులో ఉన్న ఈటల కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడారు. ఏ ఎన్నికలు వచ్చినా బీజేపీ తక్కువ చేసి చూడదన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో ఎలా కొట్లాడామో స్థానిక సంస్థల ఎన్నికల్లో

మిగతా 2 లో

## పీడీఎస్ బియ్యం విషయంలో మిల్లర్లకు మంత్రి ఉత్తమ్ వార్ణింగ్

**రీసైక్లింగ్ చేసే మిల్లర్లపై కఠిన చర్యలు**



హైదరాబాద్, జూన్ 21 (తీన్మార్ న్యూస్): రైస్ మిల్లర్లకు ప్రభుత్వం నుంచి ఎలాంటి వేధింపులు ఉండవని పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మాదాపూర్ హైటెక్స్‌లో మూడు రోజుల పాటు జరిగే మూకాంబికా రైస్, గ్రెయిన్‌టెక్

మిగతా 2 లో



## రూ.2 కోట్ల అంచనా వ్యయంతో గద్దర్ మల్టీపర్పస్ ఆడిటోరియం

**నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి రాజనర్సింహ**

సంగారెడ్డి, జూన్ 21 (తీన్మార్ న్యూస్): ప్రజాసంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ.2 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న గద్దర్ మల్టీపర్పస్

మిగతా 2 లో

# కాంగ్రెస్ లో చేరిన కారు పార్టీ సీనియర్ నేత



**మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యి సలహాలు సూచనలు తీసుకుంటామన్నారు. సహకరించాలని కోరామని తెలిపారు. పెద్దలుగా సహకరించాలని కోరామని తెలిపారు. దీంతో పోచారం స్పందించి హస్తం గూటికి చేరారు. అనంతరం పోచారం మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పడి పదేళ్ల పూర్తి అయ్యిందని తెలిపారు. రేవంత్ నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. రేవంత్ ని నేనే ఇంటికి ఆహ్వానించా అన్నారు. రైతు పక్షపాత నిర్ణయం తీసుకుంటున్నారని తెలిపారు. రైతుల కష్టాలు తీరాలని కాంగ్రెస్ లోకి వచ్చా అని తెలిపారు. ఆరు నెలల పాలన చూశామన్నారు. చిన్న వయసులోనే అన్ని సమస్యలు అవగాహన చేసుకుంటున్నారని తెలిపారు. రాజకీయంగా నేను ఏం ఆశించడం లేదన్నారు. రైతు బాగుండాలి అనేదే నాకు ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వానికి చేదోడు వాదోడు గా ఉంటా అని క్లారిటీ ఇచ్చారు. టీఆర్ ఎస్ కంటే ముందు నేను టీడీపీ అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. నా రాజకీయ జీవితం కాంగ్రెస్ తోనే మొదలైందన్నారు. ఒక్కొక్కరి అభిప్రాయం ఒక్కోలా ఉంటుందన్నారు.

# రూ.2 కోట్ల అంచనా వ్యయంతో గద్దర్ మల్టీపర్పస్ ఆడిటోరియం



**మొదటి పేజీ తరువాయి**

ఆడిటోరియం నిర్మాణ పనులకు జూన్ 21న మంత్రి శంకుస్థాపన చేశారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో రూ.8 కోట్ల 40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన మున్సిపల్ పరిపాలన భవనాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. తెల్లాపూర్ మునిసిపాలిటీలో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణం 15 రోజుల్లో మొదలు పెడతామని మంత్రి హామీ ఇచ్చారు. చెరువులను, కుంటలను కాపాడుకోవాలని లేదంటే భవిష్యత్తు తరాలకు మనుగడ ఉండదని ఆయన హితవు పలికారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చేపట్టే ప్రతిపనిలో ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా స్తంభం, మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించారు.

# గ్రూప్-2 అభ్యర్థులకు ఉచిత ఆన్‌లైన్ గ్రాండ్ టెస్టులు

ఉన్న అభ్యర్థులు జులై 5 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.

**ప్రతివారంలో రెండు రోజులు**

అలాగే జులైలో ప్రతివారంలో రెండు రోజులు గ్రాండ్ టెస్టులు నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. జులై 8, 9 తేదీల్లో మొదటి గ్రాండ్ టెస్ట్, జులై 15, 16 తేదీల్లో రెండో గ్రాండ్ టెస్ట్, జులై 22, 23 తేదీల్లో మూడో గ్రాండ్ టెస్ట్, జులై 30, 31 తేదీల్లో నాలుగో గ్రాండ్ టెస్ట్ నిర్వహించబోతున్నట్లు పేర్కొంది. ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. తెలంగాణలోని వివిధ ప్రభుత్వ విభాగాల్లో 783 గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2022-డిసెంబరు 29న నోటిఫికేషన్ విడుదలచేసిన సంగతి తెలిసిందే. ఈ ఉద్యోగాలకు మొత్తం 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఒక్కో పోస్టుకు సగటున 705 మంది చొప్పున పోటీ పడుతున్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన షెడ్యూలు ప్రకారం 2024, ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష నిర్వహించనున్నారు.

లి పేపర్-1 (జనరల్ స్టడీస్ %డ% జనరల్ ఎబిలిటీస్): 150 ప్రశ్నలు-150 మార్కులు.
లి పేపర్-2 (హిస్టరీ, పాలిటీ %డ% సొసైటీ): 150 ప్రశ్నలు-150 మార్కులు.
లి పేపర్-3 (ఎకానమీ %డ% డెవలప్‌మెంట్): 150 ప్రశ్నలు-150 మార్కులు.
లి పేపర్-4 (తెలంగాణ ఉద్యమం, రాష్ట్రావతారణ): 150 ప్రశ్నలు-150 మార్కులు.

# సింగరేణి సంస్థకు నష్టం వాటిల్లకుండా చూస్తా

**మొదటి పేజీ తరువాయి**

పెట్టుకొని చేపట్టామని కిషన్ రెడ్డి చెప్పారు. ఒడిశాలోని నైని బ్లాక్ లో సింగరేణి కి లాభం వచ్చే విధంగా ప్రొడక్షన్ స్టార్ట్ చేస్తామని అన్నారు. దీనిపై త్వరలోనే ఒడిస్సా, తెలంగాణ ప్రభుత్వాలతో మాట్లాడతామని కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణి కాలరీస్ లో కేంద్ర ప్రభుత్వానికి 49% వాటా ఉందని చెప్పారు. సింగరేణిని కాపాడుకునే బాధ్యత కేంద్రంపైనా ఉందని చెప్పారు. గత ప్రభుత్వ విధానాల వల్ల సింగరేణి నష్టాల్లోకి వెళ్లిందని అన్నారు. కమర్షియల్ మైన్ యాక్షన్ పారదర్శకంగా జరుగుతుందని, బిడ్డర్స్ కు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. పదేండ్ల క్రితం పరిశ్రమలకు పవర్ హాలీడే ఇవ్వాల్సిన పరిస్థితి ఉండేదని, కొత్త పాలసీ వల్ల నిరంతరం విద్యుత్ సరఫరా అవుతోందని చెప్పారు.

# సచివాలయంలో ప్రారంభంమైన రెండు మహిళా శక్తి క్యాంటీన్లు

హైదరాబాద్, జూన్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళ అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న విషయం విదితమే. ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు కరెంటు బిల్లు ఉచితం, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. మరోవైపు మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి తాజాగా మహిళా శక్తి క్యాంటీన్లు కూడా తెచ్చారు. ఈ క్రమంలోనే శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రెండు మహిళా శక్తి క్యాంటీన్లు పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, సీఎస్ శాంతికుమారి ప్రారంభించారు. మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా అమ్మ చేతి వంటను ప్రతి ఇంటికి అందించాలని పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మహిళా సంఘ సభ్యులందరినీ కోటీశ్వరులను చేయడమే లక్ష్యం అని, గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ టార్గెట్ అని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలుగా మహిళలు ఎదగాలని, వేల మందికి ఉపాధి కల్పించాలని అన్నారు. మహిళా శక్తి క్యాంటీన్లకు సెక్రటేరియట్ లో మొదటి అడుగు పడిందన్నారు. అన్ని జిల్లాల్లో మహిళా శక్తి క్యాంటీన్లను ప్రారంభించాలని, 20 రోజుల్లో జిల్లా ఆస్పత్రుల్లో మహిళా శక్తి కాంటీన్లు ప్రారంభిస్తామన్నారు. మహిళా శక్తి క్యాంటీన్లలో నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. కాగా, రెండేళ్లలో జిల్లాకు ఐదు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 150 క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మహిళా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్లు, ఆస్పత్రులు, దేవాలయాలు, బస్టాండ్లు, పారిశ్రామిక, పర్యాటక ప్రాంతాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నారు.

# కేయూలో కొలిక్కిరాని పీహెచ్‌డీ సీట్ల భర్తీ






**మొదటి పేజీ తరువాయి**

మళ్లీ ఉద్యమిస్తామని స్పష్టం చేస్తున్నారు.

**గత ఏడాది 34 రోజుల ఆందోళన**

కాకతీయ యూనివర్సిటీలో 2017లో పీహెచ్‌డీ నోటిఫికేషన్ ఇవ్వగా, మళ్లీ 2022లో అడ్మిషన్లకు షెడ్యూల్ ప్రకటించారు. ఇందులో యూజీసీ నెట్, జేఆర్ఎఫ్, గేట్, ఎంఫిల్ తదితర అర్హత కలిగిన వారికి కేటగిరీ-1, ఎంట్రన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా కేటగిరీ-2 కింద పీహెచ్‌డీ సీట్లు భర్తీ చేయాల్సి ఉంది. ఈ మేరకు 2023 మార్చిలో కేటగిరీ-2 అడ్మిషన్లకు నోటిఫికేషన్ ఇచ్చి, ఆగస్టు 29న ఫలితాలు కూడా ప్రకటించారు. కాగా, మొత్తం 212 సీట్లలో కేటగిరీ-2లోని కొన్ని సీట్లను ఆఫీసర్లు విక్రయించి, అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. అప్పటి వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ ఆధ్వర్యంలో ఒక్కో సీటును దాదాపు రూ.2 లక్షలకు అమ్ముకున్నారని విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తూ సెప్టెంబర్ 5న ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో వర్సిటీ ఆఫీసర్లు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసులు పెట్టి, విద్యార్థులపై దాడులకు పాల్పడడంతో ఆందోళన తీవ్రం చేశారు. అక్టోబర్ 9 నుంచి జరగగా దాదాపు 34 రోజుల పాటు కాకతీయ యూనివర్సిటీ అట్టుడికింది. ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతరు

విద్యార్థులు ఉద్యమం చేస్తున్న సమయంలో టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి కేయూలో స్టూడెంట్ల నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రభుత్వం కొలువు దీరిన తర్వాత పీహెచ్‌డీ అక్రమాలపై ఫిబ్రవరిలో త్రీ మెన్‌కమిటీ వేయగా, కమిటీ సభ్యులు అక్రమాలు నిజమేనని తేల్చారు. ఆ తరువాత ఏప్రిల్‌లో కమిటీ రిపోర్ట్ కూడా ఇచ్చారు. కానీ, ఆ సమయంలో వీసీగా ఉన్న తాటికొండ రమేశ్ కమిటీ రిపోర్ట్‌ను బహిర్గతం చేయకుండా జాగ్రత్తపడ్డారు. దీంతో వివిధ విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేపట్టి వీసీని నిలదీశాయి. వాస్తవానికి అదే రిపోర్టులో కేటగిరీ-1లో ఖాళీగా ఉన్న సీట్లను అర్హులైన అభ్యర్థులతో భర్తీ చేయాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి కూడా సూచించింది. కానీ, వర్సిటీ అధికారులు ఆ విషయాన్ని లైట్ తీసుకున్నారు. దీంతోనే పీహెచ్‌డీ అభ్యర్థులు ఇప్పటికీ అడ్మిషన్ల కోసం ఆందోళనలు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదిలాఉంటే వర్సిటీ ఆఫీసర్లే ఖాళీలు భర్తీ చేయకుండా, ఉన్నతాధికారులను కూడా తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.

**సీట్లు భర్తీ చేయాలంటూ అభ్యర్థుల డిమాండ్**

ఆఫీసర్లు అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టిన అనంతరం కేటగిరీ-1లో 72, కేటగిరీ-2లో 8 సీట్లు వేకెంట్ ఉన్నట్లు తెలిసింది. మొత్తంగా 80 సీట్లు ఖాళీగా ఉండగా వాటిని అర్హులైన అభ్యర్థులతో భర్తీ చేయాలని పీహెచ్‌డీ ఆస్పిరెంట్స్, విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్‌చేస్తున్నారు. ఇదే విషయాన్ని ఇప్పటికే ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డితోపాటు వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ వాకాటి కరుణ దృష్టికి కూడా తీసుకెళ్లారు. ప్రభుత్వం పీహెచ్‌డీ సీట్ల భర్తీ విషయంలో సానుకూలంగా ఉన్నప్పటికీ వర్సిటీ అధికారులే వివిధ సాకులతో తాత్సారం చేస్తున్నారని విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు వర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వద్ద ఆందోళన చేపట్టి రిజిస్ట్రార్ మల్లారెడ్డికి వినతి పత్రం కూడా అందించారు. అర్హులైన అభ్యర్థులకు పీహెచ్‌డీ ప్రవేశాలు కల్పించాలని, లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

# జులై 17 నుంచి 31 వరకు నిర్వహించనున్న డీఎస్సీ పరీక్ష




**మొదటి పేజీ తరువాయి**

ముందే టెట్ నిర్వహించాలన్న నిరుద్యోగుల డిమాండ్‌కు తెలంగాణ ప్రభుత్వం జూన్ 20 వ తేదీ వరకు దరఖాస్తుల గడువు పెంచింది. తొలుత ప్రకటించిన నోటిఫికేషన్ ప్రకారం ఏప్రిల్ 4వ తేదీతో ఆన్‌లైన్ దరఖాస్తు గడువు ముగుస్తుంది. ఇక జులై 17 నుంచి 31 ఆన్‌లైన్ విధానంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ కమిషనర్ వెల్లడించారు. తాజాగా టెట్ నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో డీఎస్సీ దరఖాస్తు గడువు పొడిగించినట్లు వెల్లడించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రంలో 2 లక్షల 800మంది అభ్యర్థులు టీచర్ పోస్టులకు పోటీపడుతున్నారు. తెలంగాణ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కింద మొత్తం 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ గత నెల 29న డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. మార్చి 4 నుంచి ఈ పోస్టులకు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. డీఎస్సీ రాయాలంటే ముందుగా టెట్‌లో అర్హత సాధించాలి. పైగా టెట్‌లో సాధించిన మార్కుల్లో డీఎస్సీకి 20 శాతం వెయిటేజీ ఉంటుంది. దీంతో ఈ ఏడాదికి టెట్ నిర్వహించకపోవడంతో డీఎస్సీ 2024కి దరఖాస్తు చేసుకునే అర్హత కోల్పోతామని డీఈడీ, బీఈడీ పూర్తి చేసిన నిరుద్యోగులు ఆందోళన పద్దారు. దీనిపై స్పందించిన సర్కార్ డీఎస్సీకి ముందే టెట్ నిర్వహణకు ప్రకటన వెలువరించింది. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేష ను రద్దు చేసిన తెలంగాణ ప్రభుత్వం మొత్తం 11 వేల 062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది. ఇందులో 2వేల629 స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీలు 6వేల508, భాషా పండితులు 727, పీఈటీలు 182, ప్రత్యేక కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 220, ఎస్జీటీ (స్పెషల్ ఎడ్యుకేషన్) 796 కొలవులు ఉన్నాయి. ఇక గతంలో దరరఖాస్తు చేసుకున్న వారు ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేకపోయినప్పటికీ ఎడిట్ చేసుకునే అవకాశం కల్పించింది ప్రభుత్వం. పోస్టుల సంఖ్య పెంపుతో అన్ని జిల్లాల్లో కూడా ఎక్కువ సంఖ్యలో ఖాళీలు ఉన్నాయి.

## సింగరేణిని ప్రైవేటీకరించేందుకు

# బీజేపీ కుట్ర



**మొదటి పేజీ తరువాయి**

ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఏపీలో టీడీపీకి 16 ఎంపీ సీట్లు వచ్చాయి. దీంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆ పార్టీ అడ్డుకోగలిగింది అని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష అని ఆయన అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులూ బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకున్నాం. ఇప్పుడు మేం దిగిపోగానే బొగ్గు గనులు వేలం వేస్తున్నారు. బీజేపీ చేస్తున్న ఈ పనికి కాంగ్రెస్ సహకరిస్తున్నది. బొగ్గు గనులు వేలం వేయొద్దని 2021 డిసెంబర్‌లో కేంద్రానికి కేసీఆర్ లేఖ రాశారు. ఆ తర్వాత మూడ్రోజులకు పీసీసీ చీఫ్ హోదాలో రేవంత్‌రెడ్డి కూడా లేఖ రాశారు. అప్పుడు వేలం వేయొద్దని లేఖలు రాసి ఇప్పుడు వేలానికి సహకరించడం, వేలంలో పాల్గొనడం వెనుక మతలబు ఏంటి? అని ప్రశ్నించారు. కేసుల భయమా.. లేక ఇంకేదైనా ఉందా.. అంటూ విమర్శించారు.

**ఇతర రాష్ట్రాల్లో లేని వేలం ఇక్కడెందుకు?**

బీజేపీ అధికారంలోకి వచ్చాక బిహార్, ఒడిశా, తమిళనాడులోని గనులను అక్కడి ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో మాత్రం సింగరేణికి కేటాయించకుండా వేలం వేయడమేంటని ప్రశ్నించారు. చత్తీస్‌గఢ్ లోని బైలదిల్లా గనిని కేటాయించాలని వైజాగ్ స్టీల్ ప్లాంట్ కోరినా ప్రధాని మోదీ పట్టించుకోలేదు. దాన్ని వేలం వేయించి అదానీకి కట్టబెట్టారు. క్యాప్టివ్ మైన్ లేకపోవడం వల్ల వైజాగ్ స్టీల్ నష్టాల్లోకి వెళ్లింది. ఆ నష్టాలను సాకుగా చూపి ప్రైవేటీకరణకు ప్రయత్నించారు. ఇప్పుడు సింగరేణికి కూడా గనులు దక్కకుండా చేసి, ఆ తర్వాత నష్టాల పేరుతో ప్రైవేటీకరించే కుట్ర జరుగుతున్నది. బీజేపీకి రాష్ట్రంలో 8 ఎంపీ ష
సీట్లు ఇస్తే, వాళ్లు ప్రజలకు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ ఇదేనా? అని ప్రశ్నించారు. బీజేపీ తీసుకున్న నిర్ణయానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వంత పాడుతున్నారని ఆరోపించారు. భట్టి నేరుగా వేలంలో పాల్గొననున్నారని, ఇది ప్రైవేటీకరణకు ఒప్పుకున్నట్టేనని అన్నారు. 2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి, మళ్లీ మేం అధికారంలోకి వస్తాం. అప్పుడు ప్రైవేటు కంపెనీలకు కేటాయించిన గనులను రద్దు చేస్తాం. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రైవేట్ కంపెనీలు వేలంలో పాల్గొనవద్దు' అని హెచ్చరించారు.

# పీడీఎస్ బియ్యం విషయంలో మిల్లర్లకు మంత్రి ఉత్తమ్ వార్నింగ్

**మొదటి పేజీ తరువాయి**

ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. ప్రదర్శనలో బహుళజాతి, ప్రైవేట్ కంపెనీలకు చెందిన 120 స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ రైస్ మిల్లింగ్ పరిశ్రమను ముఖ్యమైన రంగంగా గుర్తిస్తామన్నారు. రైస్ మిల్లింగ్ వ్యాపారం, అనుమతులు, స్థాపన సులభతరం చేస్తామని ఆయన తెలిపారు. రైతులు, మిల్లర్లకు మేలు జరిగేలా చూస్తామన్నారు. నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరకే ప్రజలకు అందించాలని సూచించారు. మిల్లర్లు ఎవరూ పీడీఎస్ బియ్యం జోలికి వెళ్లవద్దన్నారు. పీడీఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన ఆయన హెచ్చరించారు.

# వైరల్ అవుతున్న నకిలీ వీడియోపై టీజీఆర్టీసీ ఎండీ వివరణ

## చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ




హైదరాబాద్, జూన్ 21 (తీన్మార్ న్యూస్): సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ఓ నకిలీ వీడియో గురించి టీజీఆర్టీసీ ఎండీ సజ్జనార్ వివరించారు. ఇటువంటి వీడియోలు పోస్ట్ చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న ఈ వీడియో ఫేక్. ఇది పూర్తిగా ఎడిటెడ్ వీడియో. సోషల్ మీడియాలో పాపులర్ కోసం కొందరు ఇలా వీడియోలను ఎడిట్ చేసి వదులుతున్నారు. ఇలాంటి వెకిలిచేష్టలతో ఆర్టీసీ ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదు. లైక్‌లు, కామెంట్ల కోసం చేసే ఈ తరహా అనాలోచిత పనులను ఇతరులు అనుకరించే ప్రమాదం పొంచి ఉంది. సరదా కోసం చేసే ఎడిటెడ్ వీడియోలు ఇతరులకు ప్రాణాప్రాయం కూడా కలిగిస్తాయి. ఇలాంటి ఘటనలను టీజీఆర్టీసీ యాజమాన్యం సీరియస్‌గా తీసుకుంటోంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం అని సజ్జనార్ చెప్పారు. ఆ వీడియోను ఆయన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

# పోచారం శ్రీనివాస్ రెడ్డి నివాసం వద్ద బీఆర్ఎస్ నేతల ఆందోళన

*పోచారం పార్టీ మారడం పట్ల బీఆర్ఎస్ నేతల ఆగ్రహం*

*అరెస్ట్ అయిన బాల్క సుమన్, మన్నె గోవర్ధన్, దూదిమెట్ల బాలరాజు, గెల్లు శ్రీనివాస్*



కామారెడ్డి, జూన్ 21 (తీన్మార్ న్యూస్): బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి నివాసం వద్ద అరెస్ట్ అయిన బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, మన్నె గోవర్ధన్, దూదిమెట్ల బాలరాజు, గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఇతర నేతలపై 353, 448 రెడ్ విత్ 34ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదైంది. వారిని రిమాండ్ కు తరలించనున్నారు బంజారాహిల్స్ పోలీసులు. పోలీస్ డ్యూటీని అడ్డుకోవడం, అక్రమ చొరబాటు, ఒకే ఉద్దేశంతో గుంపులుగా వచ్చి దాడి చేయడం వంటి కేసులు వారిపై పెట్టారు. 12 మంది బీఆర్ఎస్ నేతలను వైద్య పరీక్షల నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం వారిని పోలీసులు న్యాయస్థానంలో హాజరుపరచనున్నారు. కాగా, పోచారం శ్రీనివాస్ రెడ్డితో పాటు ఆయన కుమారుడు భాస్కర్ రెడ్డి ఇవాళ కాంగ్రెస్ కండువా కప్పుకున్న విషయం తెలిసిందే. పోచారం ఇంట్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడం పట్ల బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ నేతలను భయపెట్టి కాంగ్రెస్ పార్టీలోకి

తీన్మార్
తెలుగు దినపత్రిక

# పెద్దన్నగా మారుతున్న భారత్

ఇటలీలోని అపులియాలో ఉ7 శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మోడీ చేసిన తొలి విదేశీ పర్యటన ఇదే. ప్రముఖ నాయకులతో కలిసి ఈ సమావేశంలో పాల్గొంటూ తర్డ్ ఇన్నింగ్స్ ప్రారంభించడం ముఖ్యమైన క్షణం. అయితే, పొరుగుదేశాలకు ప్రథమ ప్రాధాన్యం అనే విధానానికి అనుగుణంగా 2024, జూన్ 9వ తేదీ మోదీ 3.ా ప్రమాణ స్వీకారోత్సవానికి పొరుగు దేశాలను ఆహ్వానించడంతో దౌత్య సంబంధాలు ప్రారంభమయ్యాయి. ఉ7 సదస్సుకు భారత్ ను ఆహ్వానించడం ఇది 11వ సారి. మోడీకి ఆహ్వానం అందడం ఇది వరుసగా ఐదోసారి. ఈ సమావేశాలకు సాధారణ అతిథిగా మోడీ హాజరవుతున్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో మూడో సారి ప్రధానిగా ఎన్నికవడంతో ఇతర దేశాల సీనియర్ నేతల్లో ఒకరిగా మారారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఏ దేశంలో కూడా వరుసగా మూడో సారి ప్రధాని, అధ్యక్షుడిగా ఎన్నికైన నాయకుడు లేడు. దీంతో మోడీ స్థానం మరింత బలంగా మారింది. మోడీని ఆహ్వానించిన ఇటలీ ప్రధాని గియోర్జియా మెలోనీ కూడా యూరోపియన్ ఎన్నికల్లో విజయంతో ఎగ్జయిటింట్ గా ఉంది. ఇది ఆమె మితవాద పార్టీని ఇటాలియన్ రాజకీయ విజయాల్లో అగ్రస్థానానికి తీసుకెళ్లింది. ఇతర ఉ7 నాయకుల్లో, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ ఇద్దరూ యూరోపియన్ ఎన్నికల్లో ఓటమిని ఎదుర్కొన్నారు. బ్రిటన్ ప్రధాని రిషి సునక్, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈ ఏడాది జరగబోయే ఎన్నికల్లో బలమైన ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. జపాన్ ప్రధాని ఫ్యూమియో కిషిడా బతికే ఉన్నప్పటికీ సెప్టెంబర్ తర్వాత ఆయన కొనసాగడం ప్రశ్నార్థకంగానే కనిపిస్తోంది. ఈయూ కమిషన్ నేత ఉర్సులా వాన్ డెర్ లేయెన్ మరో సారి వచ్చే అవకాశం ఉంది. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో 2025, అక్టోబర్ లో ఎన్నికలను ఎదుర్కొనబోతున్నారు. మధ్యధరా సముద్రానికి సరిహద్దుగా ఉన్న ఆఫ్రికా, ముఖ్యంగా ఉత్తర ఆఫ్రికాపై దృష్టి పెట్టేందుకు మెలోనీ ఉ7లో అధ్యక్ష బాధ్యతలు తీసుకున్నారు. దక్షిణ ఇటలీని 'బూటు'గా భావిస్తే, దక్షిణ రాష్ట్రం బారిలో ఉన్న అపులియా బూటులోని 'మడమ' భాగంలో ఉంది. ఇది తక్కువ సంపన్న ప్రాంతం. ఇటలీ దక్షిణ ప్రాంతానికి వెళ్లడం ద్వారా గ్లోబల్ సౌత్ ను ఉత్తమంగా చూడగలిగే పాయింట్ ను ఎంచుకున్నానని మెలోనీ మధ్యవర్తులతో చెప్పారు. అపులియా అయోనియన్–అడ్రియాటిక్ సముద్రాల మధ్యన ఉంది. భారత్ తో మొదలుకొని గ్లోబల్ సౌత్ లీడర్లను మెలోనీ ఉ7కు ఆహ్వానించారు. అర్జెంటీనా కొత్త అధ్యక్షుడు అల్జీరియా, జీ20 చైర్ బ్రెజిల్, జోర్డాన్, కెన్యా, ఏయూ చైర్ మౌరిటానియా, ట్యునీషియా, టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లను ఆమె ఆహ్వానించారు. దక్షిణాఫ్రికాలో కొత్త ప్రభుత్వం ఏర్పడుతుండడంతో ఆ ప్రభుత్వం లేకుండా పోయింది. దీంతో నాలుగు బ్రిక్స్ దేశాలకు ఆహ్వానం అందింది. ఉ7 గోల్డెన్ జూబ్లీ సదస్సుకు బయలుదేరిన ప్రధాని మోడీ ఉ7 సదస్సులో ఉ20, ఉ7 దేశాల మధ్య మరింత సమన్వయం తీసుకురావాలని, ఇటలీతో సంబంధాలను పెంపొందించుకోవాలని భావిస్తున్నట్లు చెప్పారు. 2021లో ఉ20 సదస్సులో మోడీ పాల్గొన్నారు. ఉ20తో సహా గతేడాది 2 సార్లు శిఖరాగ్ర సమావేశంతో పాటు మెలోనీ భారత్ లో పర్యటించారు. ద్వైపాక్షిక ఎజెండాలో మరింత వేగాన్ని, ఖచ్చితత్వంగా భారత్–ఇటలీ ఉండాలని ఇరు దేశాల ప్రధానులు కోరారు. ఇండో పసిఫిక్, మెడిటరేనియన్ ప్రాంతాలను అనుసంధానం చేయడం, వాటిని స్వేచ్ఛగా, బహిరంగ జలమార్గాలుగా ఉంచడం, చైనా ఆధిపత్యం నుంచి ముప్పును తగ్గించేందుకు ఆర్థిక సినర్జీని ఉపయోగించుకోవడం కూడా భారత్ ప్రయత్నాలే. ఉ7 దేశాలు భారత్ తమ వైపునకు రావాలని కోరుకుంటున్నాయని స్పష్టమవుతోంది. భారీ మార్కెట్ తో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆర్థిక ప్రతిష్ఠ పెరగడం ఉ7 దేశాలకు కీలకంగా మారింది. ముఖ్యంగా ఐరోపా ఉక్రెయిన్ సంక్షోభం, రష్యాతో వాణిజ్య, ఇంధన సంబంధాలకు విఘాతం, చైనాతో అసమాన ఆర్థిక భాగస్వామ్యాన్ని అనుభవిస్తోంది. కృత్రిమ మేధ (ఏఐ), ఇంధనం, ఆఫ్రికా, మధ్యధరా సముద్రంపై దృష్టి సారించిన మోడీ ఉ7 సదస్సులో పాల్గొన్నారు. తొలిసారి ఉ7 సమావేశానికి హాజరైన పోప్ ఫ్రాన్సిస్ ఏఐకి, మానవులకు మధ్య ఉన్న సంబంధం గురించి ప్రసంగించారు. గతేడాది భారత్ అధ్యక్షతన జరిగిన ఉ20 శిఖరాగ్ర సమావేశం ఫలితాలు, ఉ7 ఎజెండా మధ్య సమన్వయాన్ని నొక్కి చెప్పేందుకు, గ్లోబల్ సౌత్ పై దృష్టి పెట్టేందుకు మోడీ ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నారు. అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలను కోరడంతో పాటు, గ్లోబల్ సౌత్ ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తూనే, నిర్ణయాల తీసుకునేందుకు భారత్ ఆసక్తి చూపడం లేదు. ఉదాహరణకు కృత్రిమ మేధను శాసించే నిబంధనలపై నిర్ణయం తీసుకోవడంలో భారత్ భాగస్వామ్యం కావాలి. కానీ భారత్ రూల్ టేకర్ గా కాకుండా రూల్ మేకర్ గా ఉండాలని కోరుకుంటోందని మోదీ జోక్యంతో స్పష్టమవుతోంది. సమయం తక్కువగా ఉన్నందున, మోడీ భాగస్వామ్య పక్షాలను కాకుండా ఉ7 నాయకులను కలిసేందుకు ఉపయోగించుకున్నారు. వీరిని 'మెలో–డీ' అని పిలుచుకునే మెలోనీతో మోడీ భేటీ మోదీ, మెలోనీల మధ్య స్పష్టమైన సాన్నిహిత్యాన్ని చూపింది. ఇది ద్వైపాక్షిక సంబంధాల్లో వైవిధ్యానికి దారి తీసింది. వ్యూహాత్మక భాగస్వామ్యం పెరుగుతోంది. ఉమ్మడి రక్షణ ఉత్పత్తి, భాగస్వామ్యం అంశాలు గణనీయమైన పురోగతిని చూపుతున్నాయి. ఫ్రాన్స్, యూకే, జర్మనీ, జపాన్ తో ద్వైపాక్షిక సంబంధాల్లో ఉన్న ఆలోచనల గురించి మోడీ తన సహచరుల సమావేశంలో చర్చించారు. తన మూడో పదవీకాలంలో దాని ముఖ్యమైన భాగస్వాములను నిమగ్నం చేసేందుకు భారతీయ ఆసక్తిని పునరుద్ధరించారు. ప్రస్తుతం కొత్త పునఃసమీక్షలు అవసరం లేదని, ద్వైపాక్షిక ఎజెండాను కొనసాగించవచ్చని, భారత్ లో కొనసాగింపును చూసి ఈ నేతలు సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే వారం అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జాక్ సుల్లివన్ భారత్ లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు బైడెన్ తో పాటు కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. మోడీతో నేరుగా సమావేశం కాని ఏకైక ఉ7 నాయకుడు కెనడాకు చెందిన జస్టిన్ ట్రూడో. కానీ మోడీ ఆయనను విస్మరించలేదు, సమావేశం సందర్భంగా వారు కొద్దిసేపు సంభాషించారు.

# నెరవేరిన దేవరకద్ర దశాబ్దాల ఆకాంక్ష కల

**– ఇచ్చిన మాట నిలబెట్టుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్**

**– డిగ్రీ కళాశాలను మంజూరు ఘనత ఎమ్మెల్యే ది**

**– డిగ్రీ కాలేజీ అనుమతులకు జీవో కాపీ ఇచ్చిన విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేష్**

**– దేవరకద్ర విద్యార్థుల చిరకాల వాంఛ డిగ్రీ కళాశాల**

**– విద్యార్థుల కల నెరవేర్చిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
HIGHER EDUCATION (CE) DEPARTMENT
G.O.Ms.No.19
ORDER:
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
B.VENKATESHAM
PRINCIPAL SECRETARY TO GOVERNMENT
//FORWARDED::BY ORDER//
SECTION OFFICER





మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జూన్ 21(తీన్మార్ న్యూస్): నెరవేరిన దేవరకద్ర నియోజకవర్గ విద్యార్థుల దశాబ్దాల ఆకాంక్ష కల నిజమైన వేళ గత ఎన్నికల సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి,ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ నేడు నియోజకవర్గ కేంద్రానికి డిగ్రీ కళాశాలను మంజూరు చేయించిన ఘనత దేవరకద్ర ఎమ్మెల్యే దన్నారు. ఈ విద్యా సంవత్సరం (2024 – 2025) లోనే దేవరకద్ర కు డిగ్రీ కళాశాల మంజూరు చేయించి, విద్యారంగం పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుకున్న జియంఆర్. గతంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా దేవరకద్ర నియోజకవర్గం లో ఎన్నికల నినాదంగా మిగిలిపోయిన డిగ్రీ కళాశాల అంశాన్ని, విద్యార్థులలో కలగా మిగిలిన డిగ్రీ కళాశాలను సాధించారు. సచివాలయంలో డిగ్రీ కాలేజీ అనుమతులకు సంబంధించిన జీవో కాపీ ఇచ్చిన విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేష్ అందించారు. మార్చి నెల మొదటి నుండి ఎన్నికల కోడ్ కారణంగా ఆలస్యం ఆలస్యమైందని తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గ విద్యార్థుల చిరకాల వాంఛ డిగ్రీ కళాశాలను మంజూరు చేయించిన డిగ్రీ కళాశాలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక అనుమతులు ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, అధికారులకు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. మధుసూదన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, విద్యాశాఖ కమిషనర్ విజయ దేవసేన, ఇంటర్ విద్య కమిషనర్ శృతి ఓజా, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు

**యోగా దినోత్సవ సందర్భంగా యోగ కార్యక్రమంలో డీఆర్డీఓ**



ములుగు, జూన్ 21 (తీన్మార్ న్యూస్): ప్రపంచ యోగా దినోత్సవ పురస్కరించుకొని డీఆర్డీఏ ఆధ్వర్యంలో జిల్లా ప్రజలకు యోగ శిక్షణ కార్యక్రమాన్ని, నెహ్రూ యువ కేంద్ర వరంగల్, వారి సౌజన్యంతో శుక్రవారం రోజున ఉదయం 6 గం.లకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ములుగు నందు నిర్వహిచ్చాడం జరిగింది. ఈ యోగ శిక్షణ కార్యక్రమానికి ఏ.శ్రీనివాస్ కుమార్ డీఆర్డీఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వీటిపై అవగాహన పెంచుకోవడం కోసమే ప్రతి ఒక్కరూ ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవాలని తెలిపినారు. యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని, మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి, వారిని నిరాశ, నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందనీ డీఆర్డీఓ పెరుకొన్నారు. యోగా శిక్షణ కార్యక్రమాన్ని గురూజీ శివకుమార్, హాజరైన ప్రజలతో ఆసనాలు చేపిస్తూ ఉపయోగాలను క్లుప్తంగా వివరిస్తూ మెడిటేషన్ చేయించడం జరిగింది. తులా రవి DY&O ములుగు మాట్లాడుతూ యోగా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తు, ఇది ఆవశ్యత, బలం మరియు సమతుల్యతను మెరుగుపరుస్తుంది. రోజూవారీ పని ఒత్తిడి, ఆందోళన నిరాశకు మానసిక ఒత్తిళ్లకు మంచి ఔషధంగా యోగా పనిచేస్తుంది. గుండె ఆరోగ్యంగా పనిచేసేందుకు,దీర్ఘకాలిక సమస్యల నుండి విముక్తి పొందేందుకు,యోగా ఒక చక్కటి సాధనంగా పనిచేస్తుందని వైద్య అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి తెలిపినారు. ఈ కార్యక్రమానికి డీఆర్డీఏ డిపిఎం ఏ సతీష్, ఏపీఎం పాషా, సీసీ చంద్రమౌళి మరియు ఉద్యోగులు యువకులు పాల్గొనడం జరిగింది.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు విద్య సంస్థలను మూసి వేయాలి

**– ఫోరమ్ ఫర్ ఆర్టీఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బరిగెల విజయ్ కుమార్**



గరిడేపల్లి, జూన్ 21(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్నగర్ మొదలైన నాలుగు నియోజకవర్గాలలో ఉన్నటువంటి వివిధ మండలాలలో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకోకుండా అమాయక సామాన్య ప్రజల నుండి సంవత్సరానికి లక్షలాది రూపాయలను వసూళ్లు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు వివిధ రకాల కోచింగ్ సెంటర్ల పై సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి సూర్యాపేట జిల్లా కలెక్టర్లు స్పందించి ఎలాంటి అనుమతులు లేకుండా జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ విద్య సంస్థలు కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తూ ఎల్ కేజీ యూకేజి ఫస్ట్ క్లాస్ చదివే పిల్లల నుండి మొదలుకొని డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ చదివే విద్యార్థుల నుండి ప్రతి సంవత్సరం లక్షల రూపాయలు వసూలు చేస్తూ దందా కొనసాగిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలపై సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా కలెక్టర్లు వెంటనే స్పందించి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలు కోచింగ్ సెంటర్లు, ప్రైవేట్ పాఠశాలలను రద్దు చేయాలని ఉచిత విద్య ఉచిత వైద్య సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు న్యాయ పరిరక్షణ సేవ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఫోరం ఫర్ ఆర్టీఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బరిగెల విజయకుమార్ కోరారు.

# ఫీజుల దోపిడీ చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలను మూసి వేయాలి

**ఏబీఎస్ఏఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్**



హనుమకొండ, జూన్ 21 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీలో ఏబీఎస్ఎఫ్ కెయూ అధ్యక్షులు దూడపాక నరేందర్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యతిథిగా ఏబీఎస్ఏఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో విచ్చలవిడిగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి భారీ మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తున్న కానీ విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రైవేట్ విద్యాసంస్థల మీద చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడం సిగ్గు చెటని అన్నారు ఒక బ్రాంచికి పర్మిషన్ తీసుకొని అనేకమైన బ్రాంచ్ లు ఓపెన్ చేసి అడ్మిషన్స్ తీసుకొని ఇరుకుగదుల్లో విద్యార్థులకు తరగతులు నిరహిస్తూ విద్యార్థులకు అన్యాయం చేయడం జరుగుతుందనీ మంద నరేష్ అన్నారు జిల్లాలో దోబి పుస్తకాలు యూనిఫామ్ ఇతర సామాగ్రి పేరుతో అధిక ఫీజులు వసూల్ చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలముందు ఆందోళన చేస్తామని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి విద్యార్థి తల్లిదండ్రులకు అండగా ఉండి ప్రైవేట్ విద్యాసంస్థలమీద చర్యలు తీసుకోకుంటే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఏఫ్ కెయూ ఇంచార్జ్ మచ్చ పవన్ కళ్యాణ్ కెయు ఏబీఎస్ఏఫ్ ఉపాధ్యక్షులు హర్షం చరణ్ భరత్ అశోక్ కిరణ్ నవీన్ సురేష్ వినయ్ జితేష్ మంజునాథ్ నాగరాజు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరువాకపూర్ణిమ ఘనంగా జరుపుకున్న గ్రామస్తులు







నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, జూన్ 21(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా, మక్తల్ నియోజకవర్గంలోని ఉట్కూర్ మండలంలో నిడుగుర్తి గ్రామంలో శుక్రవారము ఏరువాక పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామస్తులు మొదట ఎద్దులను సుందరముగా అలంకరించి, గ్రామంలోని పలు వీధుల్లో ఊరేగించారు. అనంతరం గ్రామ ముఖ ద్వారము నకు ఏర్పాటు చేసిన ఏరువాక తాడును, యువకులు పోటీ పడ్డారు.

# వెచ్చ సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు





పాలకవీడు, జూన్ 21(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, హుజుర్ నగర్ నియోజకవర్గం పాలకీడు మండల బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెచ్చ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య నాగరాజు, ఎంపీటీసీ విజయ వెంకట్, బీసీ సెల్ అధ్యక్షుడు పేరూరు నాగయ్య, మండల ఎన్ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి రాజేష్ నాయుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్, సాంబయ్య, జెసిబి సైదా, బాణావత్ సైదా, పేరూరు వెంకన్న రామకృష్ణ, షేక్ సాయి, జగదీష్, మధు, పేరూరు సాయి, చంటి, రాము, నజీర్ బాయ్, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో ఎంపీ మల్లురవి విజయోత్సవ ర్యాలీ



– పాల్గొన్న అల్వాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు : సుదర్శన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, జూన్ 21(తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ ఎంపీగా విజయం సాధించిన మల్లురవి మొదటిసారి వనపర్తి జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మర్రికుంట నుంచి కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా పేలుస్తూ ముందుకు సాగారు. అనంతరం ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన విజయోత్సవ సభలో ఎంపీ మల్లు రవి కి, ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి కి పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జి.సుదర్శన్ రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం లో జి.చంద్ర రెడ్డి, శేఖర్ రెడ్డి, రాజవర్తన్ రెడ్డి, ఆదిత్య, చంద్రశేఖర్ రెడ్డి, కుప్పి రెడ్డి వెంకట్ రెడ్డి, కుప్పి రెడ్డి బలరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అడ్మిషను రద్దు చేసుకుంటే వారికి పూర్తి ఫీజును వాపసు

న్యూఢిల్లీ: విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఉన్నత విద్యాసంస్థల్లో తమ అడ్మిషను రద్దు చేసుకుంటే వారికి పూర్తి ఫీజును వాపసు ఇవ్వాలని విశ్వవిద్యాలయాలను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) ఆదేశించింది. అడ్మిషన్ల చివరి తేదీకి 15 రోజులు, అంత కన్నా ముందే అడ్మిషన్‌ను రద్దు చేసుకుంటే 100 శాతం ఫీజు రిఫండ్ ఇచ్చేలా కొత్త నిబంధనలు జారీ చేసింది. 2024–25 విద్యాసంవత్సరం నుంచే ఈ కొత్త ఫీజు రిఫండ్ పాలసీని అమలు చేయాలని వర్సిటీలను ఆదేశించింది.

# నీట్ పరీక్ష అవకతవకలపై ప్రధాని స్పందించాలి

**దోషులను శిక్షించాలి**

**డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన**

హనుమకొండ, జూన్ 21 (తీన్మార్ న్యూస్): నీట్ పరీక్ష లో జరిగిన అవకత ఒకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ )హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహం దగ్గర డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నీట్ పరీక్షను, రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. నీటు పరీక్షల్లో జరిగిన అక్రమాల వల్ల దేశంలో 24 లక్షల మంది విద్యార్థులు నష్టపోయారని, ప్రశ్నాపత్రాన్ని లీకేజీ చేసి, 30 నుంచి 50 లక్షలకు అమ్ముకున్నారని, విచారణలో వెలుగు చూసిన ఇప్పటివరకు దేశ ప్రధాని నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉందని, విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం సమంజసం కాదని, బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే అక్రమాలు జరిగాయని, ప్రశ్న పత్రాలను లీకేజీ చేసి అమ్ముకోవడం దారుణమని, ఇప్పటివరకు దోషులను శిక్షించకపోవడం విడ్డూరమని, ఎన్ టి ఏ నిర్వహించిన పరీక్షల్లో అనేక అక్రమాలు వెలుగులోకి వస్తున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని, అక్రమాలు జరగాయని ప్రభుత్వమే చెప్తున్న పరీక్షలు ఎందుకు రద్దు చేయడం లేదని, అన్నారు. గతంలో



మాదిరిగా రాష్ట్రాల్లోనే పరీక్షలు నిర్వహించాలని, కేంద్రస్థాయిలో పరీక్ష నిర్వహించడం వల్ల అక్రమాలకు తావిస్తుందని, అన్నారు. హర్యానా, బీహార్, గుజరాత్ రాష్ట్రాలు కేంద్రంగా జరిగిన అక్రమాలపై ప్రధాని నరేంద్ర మోడీ గారు స్పందించాలని, విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నీటు పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని, అక్రమాలపై సిట్టింగ్ జర్జితో న్యాయ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శిలు మంద సురేష్, ఓర్సు చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు మొలుగూరి అశోక్, ఎం.సతీష్, శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనిల్ లు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్

**- పిడిఎస్యూ కేయూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం**

**- కాకతీయ యూనివర్సిటీ పిడిఎస్యూ కార్యదర్శి మర్రి మహేష్**

హనుమకొండ, జూన్ 21 (తీన్మార్ న్యూస్): నీట్ యూజీ ప్రవేశ పరీక్ష ఫలితాలు నిబంధనల ప్రకారం ఈనెల 14వ తేదీన విడుదల కావాల్సి ఉండగా ముందస్తుగా విడుదల చేయడంలోనే పరీక్షల నిర్వహణలో లోపాలున్నాయని చెప్పకనే చెప్పినట్టున్నాయని నీట్ యూజీ -2024 లో జరిగిన అవకతవకలపై ప్రధాని మోదీ స్పందించాలని వారు డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ ముందు పిడిఎస్యూ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దహనం చేసారు. వెంటనే నీట్ యూజీ -2024లో జరిగిన అవకతవకలపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని



వారన్నరు. నేషనల్ ఎలిజిబిలిటీ ఏజెన్సీనీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేసారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పిడిఎస్యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చెప్పడుతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పిడిఎస్యూ నాయకులు. నర్సింహా. సూర్య. శివ. సందీప్ తరుణ్. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**- ఏబీవీపీ ఆధ్వర్యంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో వేడుకలు**

యాచారం, జూన్ 21(తీన్మార్ న్యూస్): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మాల్ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని కృష్ణవేణి స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటి సభ్యులు కందడి శ్రీరామ్ మాట్లాడుతూ యోగా అంటే వ్యాయామ సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం అని, ఇది హిందూత్వ అధ్యాత్మిక సాధనలలో ఒక భాగం అని, మోక్ష సాధనలో భాగమైన ధ్యానం అంతఃదృష్టి, పరమానంద ప్రాప్తి లాంటి అధ్యాత్మిక పరమైన సాధనలకు పునాదనీ, దీనిని సాధన చేసే వాళ్ళను యోగులు అంటారనీ, వీరు సాధారణ సంఘ జీవితానికి దూరంగా మునులు సన్యాసులవలె అడవులలో ఆశ్రమ జీవితం గడుపుతూ సాధన శిక్షణ లాంటివి నిర్వహిస్తుంటారు. ధ్యానయోగం ఆధ్యాత్మిక సాధనకు మానసిక ఆరోగ్యానికి చక్కగా తోడ్పడుతుందనీ హఠయోగములో భాగమైన శారీరకమైన ఆసనాలు శరీరారోగ్యానికి తోడ్పడి ఔషధాల వాడకాన్ని తగ్గించి దేహధారుద్యాన్ని, ముఖ వర్చస్సుని ఇనుమడింప చేస్తుందనీ కావున విద్యార్థులు అందరూ కూడా యోగాను అలవర్చుకోవాలని విద్యార్థులకు హిత బోధ చేశారు. శారీరక, మానసిక ఆరోగ్యాలను పెంపొందించడంలో యోగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందనీ, భారత దేశంలో కొన్ని వేల సంవత్సరాల క్రితం నుంచీ దీన్ని అభ్యసిస్తూ వస్తున్నారు. మన పూర్వీకులు అని అందుకనే ఇది ప్రపంచ దేశాల్లోనూ బాగా ప్రాచుర్యం పొందుతోంది అని,మరి ఇలాంటి యోగాను రోజు వారీ వ్యాయామంలో భాగం చేసుకోవడం వల్ల మనకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి అని, యోగా మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది అలాగే దీని



వల్ల అకారణంగా మనం ఎదుటి వారిపై అసూయ, కోపం, ద్వేషం లాంటి వాటిని మనసులో నింపుకోకుండా ఉంటాం. దీంతో మనకు మనమే చాలా ఆరోగ్యంగా ఉంటాం అని అన్నారు. ఇది పారా సింపథెటిక్ నాడీ వ్యవస్థను సక్రియం చేస్తుంది. అందువల్ల ఒత్తిడి తగ్గుముఖం పడుతుంది అని మాట్లాడారు. ఏ పనినైనా గాబరా పడిపోకుండా నిదానంగా చేసేందుకు ప్రయత్నిస్తాం అని దీంతో ఆందోళన లేకుండా జీవనం గడపగలుగుతామని, రిలాంక్సింగ్‌గా ఉండ గలుగుతాం అని అన్నారు. అందుకే విద్యార్థులు అందరూ కూడా రోజు వారి దిన చర్యలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. ఏ బి వి పి ధర్నాలు రాస్తరోకోలు, బంద్ లే కాదు నిర్మాణాత్మక కార్యక్రమాలతో విద్యార్థులను ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏబివిపి రాష్ట కార్యవర్గ సభ్యులు దొంతగొని శివ కృష్ణ,సిటీ ఎయిస్యూటీవ్ మించ సందీప్, ప్రశాంత్, శివ, గనీ, హరి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**తాడ్వాయి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ధనసరి వెంకన్న**

తాడ్వాయి, జూన్ 21 (తీన్మార్ న్యూస్): సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, మోసాలపై అప్రమత్తంగా ఉండాలని తాడ్వాయి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ధనసరి వెంకన్న అన్నారు. శుక్రవారం మండలంలోని కాటాపూర్, రంగాపూర్ గ్రామాల్లో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటీపీ లు, ఏటీఎం కార్డు, పిన్ నెంబర్లు, వ్యక్తిగత సమాచారం ఎవరికి చెప్పవద్దన్నారు. రోజు రోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, ఎందరో అభాగ్యులు నష్టపోతున్నారని అన్నారు. ఫిర్యాదులుంటే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి పోలీసులు ఆర్మీ




రమేష్, సంధ్యానందా, గొంది రవీందర్, యూత్ నాయకులు, గ్రామస్తులు, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ జూనియర్ కాలేజ్ లో కరెంట్ షాక్ తో విద్యార్థి మృతి

**- న్యాయం చేయాలని ధర్నా నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు**

ఇబ్రహీంపట్నం, జూన్ 21(తీన్మార్ న్యూస్): నారాయణ జూనియర్ కాలేజ్ లో కరెంట్ షాక్ తో మృతి చెందిన ఇంటర్ ఫస్టియర్ విద్యార్థి గిరీష్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని కోహెడ బ్రాంచ్ ముందు శుక్రవారం రోజు అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) నాయకులు దర్నా కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతు నారాయణ యాజమాన్య నిర్లక్ష్యమే దీనికి ప్రధాన కారణం కాబట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, కుటుంబానికి 50 లక్షల ఎక్ష్రేషియా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి కార్పొరేట్ స్కూల్, కాలేజీలు రోజురోజు పెరుగుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని ఇలాంటి కళాశాలలను వెంటనే సీజ్ చేయాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా




ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు శివకుమార్ గౌడ్, కార్యదర్శి క్రాంతి, సహాయ కార్యదర్శి వంశీ వర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు అర్జున్ గౌడ్, జిల్లా నాయకులు ప్రవీణ్, వెంకటేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**- సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్**

యాచారం, జూన్ 21(తీన్మార్ న్యూస్ ): మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న గౌరవేతనం, మెనూ చార్జీలు,గుడ్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలని సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యాచారం మండల విద్యాధికారి కార్యాలయంలో శుక్రవారం రోజు మెమోరాండం ఇచ్చారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ చందనాయక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు పెండింగ్లో ఉన్నాయని నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంట చేసి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో కార్మికులు అప్పుల పాలు అవుతున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర మంతటా గృహ లక్ష్మి పథకం పేరుతో గ్యాస్ సిలిండర్, 500 /-లకే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి అమలు శ్రీకారం చుట్టింది. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైయినా గ్యాస్ ను సబ్సిడీ కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన



హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10000/- రూపాయలు వేతనం అమలు చెయ్యాలని అన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఈ నెల 24 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. 24 న చేపట్టే ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథక కార్మికులు నరేందర్, నర్సమ్మ, హంసమ్మ, నాగమ్మ, సుగుణమ్మ, జంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# 4వ బెటాలియన్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

మామునూర్, జూన్ 21 (తీన్మార్ న్యూస్): పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నాలుగో బెటాలియన్లో అంతర్జాతీయ యోగా దినోత్సవంను "ది ఆర్ట్ ఆఫ్ లివింగ్" యొక్క సభ్యుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమాండెంట్ డి శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కమాండెంట్ మాట్లాడుతూ యోగా భారత దేశంలో ఉద్భవించిన భౌతిక, మానసిక మరియు ఆధ్యాత్మిక అభ్యాసనమే 'యోగ' అని, యోగ అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది ఇది రోజువారి పని ఒత్తిడికి, మానసిక ఒత్తిడికి యోగా మంచి దివ్య ఔషధంగా పనిచేస్తుంది అన్నారు కావున సిబ్బంది అందరూ ప్రతిరోజు యోగ, మెడిటేషన్ చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్, వీరన్న, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శోభన్, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు,



రాజ్ కుమార్, అశోక్, వెంకటేశ్వర్లు, కృష్ణ, మరియు అధికారులు సిబ్బంది మరియు ట్రైనీ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి కృషి చేయాలి**

**జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్**

ములుగు జిల్లా, జూన్ 21 (తీన్మార్ న్యూస్): గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, స్వయం ఉపాధి పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్




హుస్సేన్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ , ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా,డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో గిరిజనులకు అందిస్తున్నా సంక్షేమ పథకాలు, విద్య , వైద్య తదితర సదుపాయాల వివరాలను అధికారులను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ తెగల సాంఘిక - ఆర్థిక అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని, జిల్లాలో షెడ్యూల్డ్ తెగల హక్కుల పరిరక్షణకై అధికారులు కృషి చేయాలని, షెడ్యూల్డ్ తెగల సాంఘిక - ఆర్థిక అభివృద్ధికి వివిధ ప్రణాళికల రూపకల్పనకు కృషి చేయాలని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలని, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రూపొందించిన ప్రణాళికలను షెడ్యుల్డ్ కులాల వారికి అందేవిధంగా చూడాలని అన్నారు. గిరిజన ప్రాంతాలలో ఉండే గ్రామాలకు సదుపాయాలు రవాణా, విద్యుత్, వైద్యం, విద్య త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో చదువుకున్నా విద్యార్థుల పూర్తి వివరాలు సేకరించాలని, వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారు వారి ఆర్థిక పరిస్థితి తదితర అంశాలను తెలుసుకునే విధంగా సర్వే నిర్వహించాలని తెలిపారు. అధికారులు గిరిజన ప్రాంతాలలో పర్యటిస్తూ పరిశీలిస్తూ వారి సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. ప్రత్యేకంగా గిరిజన యువతి యువకులకు ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి , తదితర రంగాలలో ఉపాధి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. స్థానిక యువతకు స్థానిక ప్రాంతాలలోనే ఉపాధి కల్పించే విధంగా చిన్న చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. గిరిజనులు తమ సమస్యలపై దరఖాస్తులను సమర్పిస్తే వాటికి ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ ములుగు జిల్లాను అధికారుల సమన్వయం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నమన్నారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ సూచన మేరకు ములుగు జిల్లాలో మొదటి సారిగా విద్య పూర్తి చేసిన యువతి యువకులపై ప్రయోగాత్మకంగా స్వర్వే నిర్వహించి వారి వివరాలు నమోదు చేస్తాం అని, ములుగు ప్రాంతం లో పరిశ్రమలు నెలకొల్పే ఉద్దేశ్యం ఉన్నవారికి పూర్తి సహకారం అందించడం జరుగుతుందని తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఐటీడీఏ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా 1936 మంది యువతీ యువకులు ఉపాధి పొందారని తెలిపారు. ఎంఎస్ఎంఈ ద్వారా ఐటీడీఏ గిరిజన మహిళ సంఘాలను ఏర్పాటు చేసి వారితో కుటీర పరిశ్రమలు నెలకొల్పి వారి ఆర్థికాభివృద్ధిని మెరుగు పరచడానికి దోహదం చేస్తున్నాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లోనే ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతాలు ములుగు జిల్లాలోనే ఉన్నాయని వాటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి పరచడం ద్వారా స్థానిక గిరిజన యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఏకో టూరిజం కారిడార్ గా ఏర్పాటు చేస్తామని అన్నారు. గిరిజన ప్రాంతాలలో ఉండే గిరిజనుల ఆరోగ్యం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని గర్భిణీ స్త్రీలను డెలివరి సమయానికి ఆస్పత్రిలో చేర్చి వారికి మెరుగైన సదుపాయాలు అందించడం జరుగుతుంది పేర్కొన్నారు. ముందుగా జిల్లా కలెక్టరేట్ కు విచ్చేసిన జాతీయ ST కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ కు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. మొక్కను అందజేసి ఆహ్వానించారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ లలో సౌకర్యాలు కల్పించాలి

**- కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన పెరిక మధు**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూన్ 21(తీన్మార్ న్యూస్): జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కీంలో సీటు పొందిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత కార్పొరేట్ విద్యను అందించే బెస్ట్ అవైలబుల్ స్కీంలో స్కూల్ లలో బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్, షూస్, ఐఐటి, నీట్ విద్యను ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం అందించాలని, ఇంత వరకు స్కూల్ ఓపెనై పది రోజులు కావస్తున్న ఇప్పటివరకు పిల్లలకు ఎటువంటి వి అందజేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న స్కూల్ కాలేజీల పైన తక్షణమే చర్య తీసుకుని పై అంశాలు వెంటనే పరిష్కారం చేపడుతూ, పరిష్కరించాలని వినతి పత్రం పెరిక మధు అధ్వర్యంలో అధ్యాపక బృందం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.



# అమ్మ ఆదర్శ పాఠశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంతు జెండగే





రాజాపేట, జూన్ 21(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, మల్లగూడెం, పారుపల్లి అమ్మ ఆదర్శ పాఠశాలలను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు జండగే శుక్రవారం సందర్శించారు. పాఠశాలల్లో చేపట్టిన త్రాగునీరు వసతి, టాయిలెట్ల రిపేర్లు, ఎలక్ట్రిసిటీ పనులు, మైనర్ రిపేర్ పనులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం పాముకుంట గ్రామ నర్సరీలో మొక్కల పెంపకం పరిశీలించి రాబోయే మొక్కలు నాటే కార్యక్రమానికి, అలాగే గృహ అవసరాలకు సంబంధించిన మొక్కలను సిద్ధం చేయాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీడీవో కే.నాగవేణి, ఎంపిఓ దినకర్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# తీన్మార్ న్యూస్ ఎఫెక్ట్

- రాజాపేట తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- తహసిల్దార్, సీనియర్ అసిస్టెంట్ తీర్లపై కలెక్టర్ ఆరా
- ధరణి పెండింగ్ ఫైల్స్ వెంటనే క్లియర్ చేయాలని ఫిర్యాదులపై స్పందించాలని ఆదేశం







రాజాపేట, జూన్ 21(తీన్మార్ న్యూస్): మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత జెండగే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవలె (తీన్మార్ న్యూస్) దినపత్రికలో ప్రచురితమైన వార్తకు ఆయన స్పందించారు. ధరణి ఫైల్స్ ను పరిశీలించారు, కార్యాలయ రికార్డులను తనిఖీ చేసి రిజిస్ట్రేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ సందర్శన సమయంలో తహసీల్దార్ దామోదర్ గైర్హాజరయ్యారు. తహసిల్దార్, సీనియర్ అసిస్టెంట్ పనితీరు పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. ధరణి ఫైల్స్ ను వెంటనే క్లియర్ చేయాలని, మండలంలో ఆక్రమణకు గురైతున్న కుంట చెరువుల స్థలాలను వెంటనే తనిఖీ చేసి, అక్రమ మట్టి తరలింపు అక్రమ ఇసుక రవాణా వివరాలపై నివేదికను సమర్పించాలని ఆదేశించారు. కలెక్టర్ సందర్శన సమయం లో నాయక్ తహసీల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్ఐ సలీం, ఆర్ఐ రమేష్, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి, ఇతర ఉద్యోగులు ఉన్నారు.

# చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

- పంచాయితీ కార్యదర్శి పిర్యాదు
- కేసు నమోదు చేసిన రామన్నపేట పోలీసులు






రామన్నపేట, జూన్ 21(తీన్మార్ న్యూస్): మండలంలోని ఇంద్రపాలన గరం గ్రామంలో గా చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. శుక్రవారం నాడు మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎస్కే. రసూల్ ఇచ్చిన పిర్యాదు చేశారు. శుక్రవారం ఉదయం గ్రామానికి చెందిన పుంటికూర శంకరయ్య అటుగా వెళ్లగా చెరువులో తేలుతూ కనిపించడం తో అతని నుండి అందిన సమాచారం ప్రకారం తుమ్మలగూడెం చేపల చెరువుకు వెళ్లి పరిశీలించగా, సుమారు 54 ఏళ్ల వయస్సు ఉండి గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. చేపల చెరువు వద్ద, ఫిర్యాదుదారు వెంటనే అక్కడికి వెళ్లి, అతను గుర్తింపు కార్డు నంబర్ 0356 ధరించి, బ్లూ కలర్ షర్ట్, బ్లాక్ కలర్ పాయింట్ మరియు బ్లూ కలర్ ధరించి ఉచ్చిత పాశ్వాన్ అని పేరు పెట్టాడు, తరువాత మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆసుపత్రి కి తరలించారు. ఈ విషయమై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామనీ, క్రైం నెం 119/2024, U/s 174 Cr.P.C లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మల్లయ్య తెలిపారు.

# మాల్ లో మేక దొంగల భయం



యాచారం, జూన్ 21(తీన్మార్ న్యూస్): యాచారం మండలంలోని మాల్ గ్రామంలో రెండు లక్షల ఇరవై వేల రూపాయల విలువ చేసే 8 మేకలను గుర్తుతెలియని దొంగలు గురువారం అర్ధరాత్రి అపహరించారు. మాల్ మంథన్ గౌరెల్లి ప్రధాన రహదారి సమీపంలో ఉన్న నిమ్మరాజు పుల్లయ్య దొడ్లో మేకలు అపహరణకు గురికావడం గ్రామ ప్రజల్లో దొంగల భయాన్ని కలిగిస్తుంది. శుక్రవారం తెల్లారు జామున నిమ్మరాజు పుల్లయ్య గొర్రెలు చోరీ జరిగిన విషయాన్ని గుర్తించి యాచారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటనారాయణ తెలిపారు.

# ఖరీఫ్ సీజన్ లో రాజ్యమేలుతున్న కల్తీ విత్తనాలు

## నష్టపోతున్న రైతులు కల్తీ విత్తనాలను అరికట్టడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలం

ఎమ్మిగనూరు: ఖరీఫ్ సీజన్ లో వివిధ పంటలకు సంబంధించిన కల్తీ విత్తనాలు రాజ మేలుతున్నాయని, ఈ కల్తీ ఇతను అరికట్టడంలో వ్యవసాయ శాఖ అధికారులు వైఫల్యం చెందుతున్నారని ×భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు జూ.పంపన్న గౌడ్,సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న తెలిపారు.

అనంతరం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య సమావేశంలో వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో ముందస్తు వర్షాలు కురవడంతో రైతులు వ్యవసాయం చేయడానికి సిద్ధమవుతున్న తరుణంలో రైతులు వివిధ పంట విత్తనాలను కొనుగోలు చేయడానికి జంకుతున్నారని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రైతులకు కల్తీ పత్తి, మిరప,కంది,విత్తనాలను వ్యాపారులు విక్రయించడం ద్వారా రైతులు పెద్ద ఎత్తున మోసపోవడం జరిగిందని వారు గుర్తు చేశారు. కాబట్టి వ్యవసాయం శాఖ అధికారులు కల్తీ విత్తనాలను విక్రయిస్తున్నటువంటి దుకాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, అలా విక్రయిస్తున్న దుకాణాలు సీజ్ చేసి యజమానంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నవ మాత్రపు సబ్సిడీ కాకుండా,90 శాతంతో కూడుకున్న సబ్సిడీ విత్తనాలను రైతులకు పంపిణీ చేయాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి రైతులకు మరియు రైతులందరికీ రుణ సౌకర్యం కల్పించాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి బిటి చిన్నాన్న,సిపిఐ సీనియర్ నాయకులు బీజీ విరుపాక్షి నాయుడు, దాదావలి,సమీవుల్లా, మల్లికార్జున గౌడ్, కాజా, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ యోగ డే కార్యక్రమం



- పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షుడు కె.తిరుపతయ్య

వనపర్తి ప్రతినిధి, జూన్ 21(తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ యోగా డే సందర్భంగా పెద్దమందడి మండలంలోని పార్టీ కార్యాలయం దగ్గర మండల అధ్యక్షుడు కె.తిరుపతయ్య(గున్న బాయ్), ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాలు నిర్వహించారు. బిజెపి జిల్లా కార్యదర్శి మరియు మండల యోగ కన్వీనర్ ముప్పూరి చెన్నయ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బాబన్న, మండల ప్రధాన కార్యదర్శి రాము, మండల సీనియర్ నాయకులు విష్ణువర్ధన్, చిన్న మందడి బూత్ అధ్యక్షులు మధు, చిన్న మందడి బూతు ప్రధాన కార్యదర్శి మాచరాజు, అల్వాల బూత్ అధ్యక్షులు రాము, పెద్దమందడి బూత్ అధ్యక్షులు కరుణాకర్, చిలక టోన్ పల్లి డెగరాజు, చిలకటోన్ పల్లి ముమ్మాల శివ, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే ఆరోగ్యవంతమైన సమాజం





చిట్యాల, జూన్ 21(తీన్మార్ న్యూస్): మానసిక ప్రశాంతత, చక్కని ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు ప్రతినిత్యం ప్రాణాయామం, యోగాసనాలు చేయాలని ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం చిట్యాల మండలం, చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో విద్యార్థులు యోగా ఆసనాలు, సూర్య నమస్కారాలతో పాటు విన్యాసాలు ప్రదర్శించారు. ఈ సంధర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ యోగా సాదన ద్వారా ఆరోగ్యవంతులుగా జీవనం సాగించవచ్చని శాస్త్రాలు సైతం చెబుతున్నాయని, సమాజంలో యోగా పట్ల ప్రజల్లో అవగాహన పెరిగిందన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 21న దేశవ్యాప్తంగా ఉత్సాహంగా యోగా దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా యోగా ఆసనాలు చేయవచ్చని, మనిషిలో ఏకాగ్రతతో పాటు మానసిక ప్రశాంతత, ఆరోగ్యవంతమైన జీవనంతో పాటు వివిధ రకాల రుగ్మతలను కూడా దూరం చేయవచ్చని అన్నారు. శారీర ప్రక్రియతో పాటు శ్వాసక్రియకు ప్రాణాయామం ఎంతో అవసరమని, శరీరాన్ని అదుపులో ఉంచుకోవడానికి ప్రాణాయామం ఎంతోగానో ఉపయోగపడుతుందని అన్నారు. మనస్సును స్థిరపర్చుకొని ఇంద్రియాలను అదుపులో ఉంచుకునేందుకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, రాజేశ్వరి, నరేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొ. జయశంకర్ 13వ వర్ధంతి సందర్భంగా నాయిని ఘన నివాళులు



వరంగల్, జూన్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణా సిద్ధాంతకర్త డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ 13వ వర్ధంతి సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఏకశిలా పార్క్ లోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన్ను నాయిని రాజేందర్ రెడ్డి స్మరించుకున్నారు. జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా బతికిన మహానుభావుడు జయశంకర్ అని సీఎం కొనియాడారు. సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటడంతో పాటు జనాన్ని జాగృతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, తుది శ్వాస వరకు తెలంగాణ కోసమే పరితపించారని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, లీగల్ సెల్ చైర్మన్ తోట వెంకట రాజ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్, మాజీ కార్పొరేటర్లు వీరగంటి రవీందర్, మాధవి రెడ్డి, చీకటి ఆనంద్ నలుబోల సతీష్, డివిజన్ అధ్యక్షులు వల్లాపు రమేష్, పలడుగుల ఆంజనేయులు, అన్నేశ్వరపు సురేందర్, గుంటి స్వప్న, సింగారపు రవి ప్రసాద్, తాళ్ళపల్లి మేరీ, కోడిపాక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాలికే....ఒరిగిన కరెంట్ స్తంభం

- రోడ్డు పక్కనే ప్రమాదం జరిగే దుస్థితి
- స్పందించిన నూతి సైదులు ముదిరాజ్



చిట్యాల, జూన్ 21(తీన్మార్ న్యూస్): చిట్యాల నుండి శివనేనిగూడెం వచ్చే మార్గమధ్యలో 1వ వార్డుకు అతి సమీపంలో ఒక కరెంటు పోలు ఈదురు గాలుల కారణంగా ఒరిగి రోడ్డు నుండి వచ్చి పోయే ప్రయాణికులకు వార్డు ప్రజలకు ప్రమాదకరంగా ఉన్నది. ఇది గమనించిన నూతి సైదులు ముదిరాజ్ వెంటనే ఏఈ తో మాట్లాడి ఈ యొక్క సమస్యను తక్షణమే పరిష్కరించాలని వర్షాకాలం కావున ఇంకా పెద్ద యెత్తున ఈదురుగాలులు వచ్చే అవకాశం వుంటది కనుక సమస్య పెద్దదిగా కాకముందే తక్షణమే పరిష్కరించాలని కోరగా ఏఈ వెంటనే స్పందించి ఇప్పుడే లైన్ మెన్ నీ పంపిస్తాను అతనితో మాట్లాడి తెలుసుకొని ఆ యొక్క సమస్య క్లియర్ చేస్తాననీ హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలియజేశారు.

# ఉద్యమ కేసులు కొట్టేయండి

## సీఎంకు రిక్వెస్ట్

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్ర మంత్రి బండి సంజయ్ లపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి రిక్వెస్ట్ వచ్చింది. కేసీఆర్, బండి సంజయ్ లతో పాటు రేవంత్ రెడ్డిపై సైతం నమోదైన చిన్న చిన్న కేసులను ఉపసంహరించుకోవాలని ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ తెలంగాణ సీఎంకు లేఖ రాసింది. వీటిలో 2011 మిలియన్ మార్చిలో బీఆర్ఎస్ అధినేతపై నమోదైన కేసు ఉంది. 2009లో ఆయన చేసిన ఆమరణ నిరాహార దీక్ష సమయంలో కేసీఆర్ పై పోలీసులు నమోదు చేసిన కేసు ఇంకా పెండింగ్ లో ఉందని లేఖలో ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ తెలిపింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలోకి ప్రవేశించడంపై ఓ కేసు నమోదైంది. దాంతో పాటు బండి సంజయ్ పై నమోదైన మొత్తం 42 కేసులు కొట్టివేయాలని రిక్వెస్ట్ చేశారు. పోలీసులు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తున్నారంటూ చేసిన కీలక ఆరోపణలపై రేవంత్ రెడ్డిపై గతంలో కేసు నమోదైంది. దాంతో పాటు కరోనా వ్యాప్తి సమయంలో కోవిడ్ ప్రోటోకాల్ ఉల్లంఘించినందుకు బండి సంజయ్ తో పాటు, రేవంత్ రెడ్డిపై నమోదైన కేసులు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయి.

# వానొస్తే... హైదర్ బాద్...

హైదరాబాద్: హైదరాబాద్ నగరం పేరుకు విశ్వనగరం..వానొస్తే నరకం. కొద్దిపాటి వానస్తే చాలు మెయిన్ రోడ్డలలో నీరు నిలిచిపోతుంది. దీనితో వాహనదారులు నానా యాతన పడుతున్నారు. గత ప్రభుత్వాలు ఈ సమస్యపై ఏనాడూ దృష్టి పెట్టకపోవడంతో వానాకాలంలో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అవుతన్నాయి. ఇళ్లలోకి నీరు వచ్చి చేరడంతో ఖరీదైన వస్తువులన్నీ పాడైపోతున్నాయని జనం గగ్గోలు పెడుతున్నారు. అయితే తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఇకపై ఈ సమస్యలకు పరిష్కారం లభించనుంది. జీహెచ్ఎంసీ అధికారులు దీనిపై కార్యాచరణ సిద్ధం చేశారు. నెల రోజుల వ్యవధిలో దీనికి సంబంధించిన పనులను పురపాలక శాఖ ఆధ్వర్యంలో బల్దియా అధికారులు మొదలు పెట్టి పూర్తి చేయబోతున్నారు. వర్షాలతో చెరువులుగా మారే ప్రాంతాల్లో దానికి సమాంతరంగా పెద్ద సంపు తవ్వి అందులోకి మళ్లించే ఏర్పాటు చేయనున్నారు. ఈ సంప్ నుంచి నీటిని మోటార్ల ద్వారా సమీపంలోని అతిపెద్ద నాలాలకు తరలిస్తారు.ఏకధాటిగా 2సెం.మీ.ల వర్షం పడితే చాలు దాదాపు 50చోట్ల చెరువుల్లా మారుతున్నాయి. ఇందులో 20 వరకు ప్రధాన ప్రాంతాల్లో మోకాలి లోతు నీరు నిలుస్తోంది. మొదటి దశలో 12 చోట్ల సంపులు నిర్మించాలని నిర్ణయించారు. పనులకు ఇప్పటికే టెండర్లు పిలిచారు. ఈ నెలాఖరుకే పనులు పూర్తి చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.హైదరాబాద్ నుంచి శంషాబాద్ వెళ్లే మార్గంలో పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ హైవే కింది భాగంలో పిల్లర్ నంబర్ 264 శివరాంపల్లి దగ్గర భారీ వర్షం పడితే ఈ ప్రాంతం చెరువుగా మారుతోంది. రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా దీనికి సమీపంలోని ప్రభుత్వ స్థలంలో 1.50లక్షల లీటర్ల సామర్థ్యంతో సంపును నిర్మించనున్నారు. ఈ నీటిని వెంటవెంటనే మోటార్ల ద్వారా బుల్కాపూర్ నాలాలోకి తరలిస్తారు.హుస్సేన్‌సాగర్ చుట్టూ నీరు నిల్చే ప్రాంతాల్లోనూ ఇలాగే సంపుల నుంచి సాగర్‌లోకి పంపించనున్నారు.రాజ్‌భవన్ రోడ్డులోని లేక్ వ్యూ అతిథి గృహం దగ్గర సంపును తవ్వబోతున్నారు. మొదటి దశ పనులు పూర్తయిన తరువాత రెండో దశలో మరికొన్నిచోట్ల నిర్మించాలని నిర్ణయించారు

**సిటీలో 25 వేలకుపైగా మ్యాన్ హోల్స్**

హైదరాబాద్ లోని రహదారులు నిత్యం రద్దీగా ఉంటాయి. ప్రతీరోజూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదువుతూనే ఉంటాయి. ఇక వర్షం కురిసిందంటే కిలో మీటర్ దూరం వెళ్లాలంటే గంటల సమయం పడుతుంది. దీనికితోడు ఎక్కడ మ్యాన్ హోళ్లు ఉంటాయోనన్న ఆందోళన. పలువురు వాహనదారులు మ్యాన్ హోళ్లలో పడి మరణించిన సందర్భాలు ఉన్నాయి. అయితే, గ్రేటర్ వ్యాప్తంగా ఉన్న లోతైన మ్యాన్ హోళ్లను ప్రజలు గుర్తించేలా జలమండలి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. అవి అత్యంత ప్రమాదకరమని చెప్పేలా వాటికి ఎరుపు రంగును అద్దుతోంది.గ్రేటర్ పరిధిలో మొత్తం 25వేలకుపైగా లోతైన మ్యాన్ హోళ్లు ఉన్నాయి. వీటిపై సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేయడంతోపాటు, వాటిని ప్రజలు తేలికగా గుర్తించేందుకు ఎరుపు రంగు పూస్తున్నారు. తద్వారా వానా కాలంలో, వర్షాలు పడిన సమయంలో మ్యాన్ హోళ్లలో పడకుండా ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేసేందుకు అవకాశం ఉంటుంది. ఇదిలాఉంటే.. నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసినప్పుడు రహదారులపైకి భారీగా వర్షపు నీరు చేరుతుంది. ఆ నీరు వెళ్లుందుకు కొందరు మ్యాన్ హోళ్లను తెరుస్తుంటారు. తద్వారా వాహనదారులకు ప్రమాదం పొంచిఉంటుంది. అలాంటి పరిస్థితి లేకుండా జలమండలి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. దీనికితోడు మ్యాన్ హోళ్లను ఎవరైనా తెరిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు. జలమండలి చట్టం 1989 సెక్షన్ 74 ప్రకారం అక్రమంగా మ్యాన్ హోళ్లు తెరిస్తే క్రిమినల్ కేసులు పెట్టే అధికారం జలమండలికి ఉంది. దీంతో ఎవరైనా తమ ఇష్టానుసారంగా ఎరుపు రంగువేసిన మ్యాన్ హోల్స్ తెరిస్తే ఇక నుంచి జైలు ఊచలు లెక్కించాల్సిందే. నగర వాసులు ఎరుపు రంగు వేసిన మ్యాన్ హోల్స్ జోలికి ఎట్టిపరిస్థితుల్లో వెళ్లకండి. మరోవైపు సీవరేజ్ సమస్యలు ఉంటే ప్రజలు లమండలి వినియోగదారుల సేవా కేంద్రం 155313కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అధికారులు సూచించారు.

# పారిశ్రామిక వేత్తలు ప్రోత్సాహిస్తాను

న్యూ ఢిల్లీ: భూపతిరాజు శ్రీనివాస వర్మ ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ మంత్రి గా పదవీ స్వీకారం చేసారు. తరువాత అయన మీడియా తో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాపై ఉంచిన భాద్యతలు ను వమ్ము కాకుండా నిర్వర్తిస్తాను. నేను ఈ స్థాయికి రావడానికి జాతీయ, రాష్ట్ర నేతలు చాలా మంది సహకరించారు . 35సం. గా పార్టీ లో ఇస్తాయి కి తీసుకు ని రావడంతో కేంద్ర మంత్రి స్థాయిలోకి తీసుకుని వచ్చి న నాయకులకు ధన్యవాదాలు. రెండు శాఖ లకు నేను మంత్రి పి ఈరెండు శాఖ లకు మంచి పేరు తీసుకుని వస్తాను. ప్రభుత్వ పాలసిలకు అనుగుణంగా నిర్ణయాలు ఉంటాయి. పారిశ్రామిక వేత్తలు ప్రోత్సాహిస్తాను. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధానమంత్రి ఆలోచనలు కు అనుగుణంగా ముందు కు తీసుకు ని వెళ్తా ను. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తో సమావేశం అయి అభివృద్ధి కి కృషి చేస్తా. రాష్ట్రం నుండి వెనక్కు వెళ్లి న పరిశ్రమ లు తీసుకుని వస్తాను. పరిశ్రమలకు భూముల కేటియింపుకు చర్యలు. ఉపాధి అవకాశాలు పెంచుతాం. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుపురంధేశ్వరి, సిఎం రమేష్, మంత్రి కింజరాపు రామ్మోహన్, మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ర తో పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లతో చర్చించి రాష్ట్ర అభివృద్ధి లో కీలక పాత్ర వహిస్తాను. ఎమ్మెల్యేలు సహకారం తో నరసాపురం పార్లమెంట్ అభివృద్ధి కి కృషి చేస్తా. వైజాగ్ స్టీల్ విషయం లో కేంద్ర ప్రభుత్వం విధాన పరంగా నిర్ణయం. చంద్రబాబు, పవన్ ఎన్డీయే కూటమి అధికారంలోకి ఉన్నాం. వారి తో సమావేశం అనంతరం విశాఖ ఉక్కు పైవివరాలు ప్రకటిస్తాం. యువతకు పరిశ్రమ లు ద్వారా ఉపాధి కల్పించడ మే నా లక్ష్యమని అన్నారు.

# 2026 నాటికి మళ్లీ అమ్మ పాలన

## రంగంలోకి దిగుతున్న చిన్నమ్మ

చెన్నై, ప్రస్తుతం శశికళ అన్నాడీఎంకేలో లేకపోయినా.. ఆ పార్టీని రక్షించేది తాను మాత్రమే అంటున్నారు. డీఎంకే కోరల నుంచి తమిళనాడు ప్రజలను కాపాడాలంటే.. అన్నాడీఎంకే రావాల్సిన పరిస్థితి ఉందంటున్నారు శశికళ. అసలు రాజకీయాలే వద్దనుకున్న శశికళ, అసలు శశికళే వద్దనుకున్న అన్నాడీఎంకే వర్గాల మనసు మారిందా..? మూడు ముక్కలైన రెండాకుల పార్టీ మళ్ళీ ఒక్కటవుతుందా..? శశికళ అందుకు సిద్దంగా ఉన్నారా? అంటే అవుననే వాదన బలంగా వినిపిస్తోంది. తమిళనాడులో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే కూటమి క్లీన్ స్వీప్ చేసింది. అన్నాడీఎంకే తో పాటు.. బీజేపీ కూడా తుడిచి పెట్టుకుపోయింది. దీంతో డీఎంకేకి పోటీ లేని పరిస్థితి కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో దివంగత సీఎం జయలలిత సహచరిణి శశికళ మళ్లీ పొలిటికల్ సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. తమిళనాడుకు నేనున్నానంటున్నారు. తన పని అయిపోలేదని.. ఇంకా పోరాడే సత్తా ఉందని చెబుతున్నారు శశికళ. 2026లో తమిళనాడులో అమ్మ పాలనను తీసుకొస్తానంటున్నారు. త్వరలోనే ప్రజల్లోకి వచ్చి పర్యటిస్తానని వారికి భరోసా కల్పిస్తామని అన్నారు.జయలలిత మరణం తర్వాత శశికళ సారథ్యంలో ఎడపాడి పలనీ స్వామి సిఎం అయ్యారు.. శశికళ జైలుకి వెళ్లాక సీన్ మారింది. పలనీ ప్లేట్ మార్చారు. శశికళను పార్టి చీఫ్ పదవి నుంచి, పార్టీ నుంచి తొలగించారు. ఆ తర్వాత పరిణామాల్లో మాజీ సీఎంలు ఓ పన్నీర్ సెల్వం, పలనీ స్వామి రెండుగా విడిపోయారు. శశికళ మేనల్లుడు టీటీవీ దినకరన్ అమ్మా మక్కల్ మున్నేట్ర కళగం ని స్థాపించారు. అంటే అన్నాడీఎంకే ఓటు బ్యాంకు మూడుగా చీలిపోయింది. కొందరు అన్నాడీఎంకే మాజీ ఎంపీలు బీజేపీ గూటికి కారడంతో లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి డ్యామేజ్ మరింత పెరిగింది.2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే అధికారంలోకి రాగా.. అన్నాడిఎంకే 64 స్థానాలకు పరిమితం అయ్యింది. తాజా లోకసభ ఎన్నికల్లో తమిళనాడు, పుదుచ్చేరిలోని 40 కి 40 స్థానాల్లో డీఎంకే కూటమి విజయం సాధించింది. డీఎంకే పట్ల వ్యతిరేకత ఉన్నా అన్నాడిఎంకె ఓటు బ్యాంకు మూడుగా చీలడంతో డీఎంకే కూటమికి కలిసొచ్చింది. అందుకే అన్నాడీఎంకే మళ్ళీ అధికారంలోకి రావాలంటే మూడు ముక్కలైన పార్టీ అంతా ఏకతాటిపైకి రాక తప్పదు అంటోంది చిన్నమ్మ. అన్నాడిఎంకెలో కూడా కీలక నేతలు అందుకు సమ్మతిస్తున్నట్లు సంకేతాలు ఇస్తున్నారు. ఏపీఎస్, ఓపిఎస్ కూడా ఇందుకు సిద్ధం కావాలని, లేదంటే డీఎంకేని కొట్టడం సాధ్యం కాదన్న వాదన బలంగా వినిపిస్తోంది. అయితే అన్నాడీఎంకేపై శశికళ నీడకూడా పడకూడదని కోరుకునే సీనియర్ నేతలు అన్నాడీఎంకేలో చాలా మందే ఉన్నారు. అన్నాడీఎంకే శశికళ చేతికి వెళితే ఇక తమ రాజకీయ భవితవ్యం ముగిసిపోయినట్లేనని వారు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో అన్నాడీఎంకేను తన ఆధీనంలోకి తీసుకోవడం శశికళకు అంత ఈజీ పనికాదు.అటు నటుడు విజయ్ కూడా తమిళగ వెట్రి కళగం స్థాపించి 2026 ఎన్నికల టార్గెట్ గా ప్రజల్లోకి వస్తున్నారు.. ఈ నేపథ్యంలో శశికళ అడుగులు ముందుకు వేస్తున్నారు.. శశికళ ప్రయత్నాలు ఏమేరకు సఫలం అవుతాయో చూడాల్సివుంది.

# డీసీసీబీ తిప్పలు

నిజామాబాద్, ఒకప్పుడు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నిజామాబాద్ సహకార బ్యాంక్ ఇప్పుడు అప్రతిష్టను మూటగట్టుకుంటున్నది. గత పాలకవర్గాలు తీసుకున్న ఇష్టారీతి నిర్ణయాలు, అడ్డగోలుగా ఇచ్చిన దీర్ఘకాలిక రుణాలతో ప్రస్తుతం డీసీసీబీ గింజుకుంటున్నది. రుణాల రికవరీ కోసం తంటాలుపడుతున్నది. తప్పకుండా ఈ నెలాఖరులోపు రుణాలను రికవరీ చేయాలని టార్గెట్లు ఫిక్స్ చేయడంతో సిబ్బంది దూకుడుగా వ్యవహరిస్తున్నది. కొందరు నిబంధనలను అతిక్రమించి వ్యవహరిస్తుండటం వివాదాస్పదం అవుతున్నది. అదీ ప్రాబల్యమున్న వారిని వదిలి రైతులనే టార్గెట్ చేసుకుని పని చేయడం విమర్శలకు తావిస్తున్నది.నిజామాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు.. రుణాల మంజూరీలో చాలా చోట్ల మార్గదర్శకాలను పాటించలేదని ఆరోపణలు ఉన్నాయి. కొందరికి నిబంధనలకు విరుద్ధంగా రుణాలు ఇచ్చినట్టు ఆరోపిస్తున్నారు. పలుకుబడి, ప్రాబల్యం ఉన్నవారు సొసైటీ కనుసన్నల్లో ఇష్టారాజ్యంగా రుణాలు తీసుకున్నట్టూ కొందరు ఆరోపణలు చేస్తున్నారు.నెలాఖరులోపు బకాయిలు వసూలు చేయాలని అధికారులు టార్గెట్ ఫిక్స్ చేశారు. దీంతో సిబ్బంది కొంత దూకుడు, మరికొంత దుందుడుకుగా వ్యవహరిస్తున్నారు. లింగంపేటలో హద్దుమీరారు. ఓ రైతు పొలం వద్ద ఎర్రజెండాలు పాతి.. భూములు స్వాధీనం చేసుకుంటామని ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి బెదిరించారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ప్రభుత్వానికే చెడ్డపేరు తెచ్చేలా ఉన్నదని గ్రహించి అధికారులు వెంటనే దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. కాగా, సహకార బ్యాంకు తీరును రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. బకాయిల వసూళ్లలో పలుకుబడి ఉన్నవారి జోలికి పోవడం లేదని, రైతులను మాత్రం భూములు స్వాదీనం చేసుకుంటామని బెదిరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రైతుల ఆందోళనకు బీఆర్ఎస్ మద్దతు కూడా ప్రకటించింది.పలువురు రుణగ్రహీతలు రెండేళ్లుగా బకాయిలు చెల్లించడం లేదు. దీంతో మొండిబకాయిల వసూళ్ల కోసం బ్యాంకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. మొత్తం రూ. 250 కోట్ల బకాయిల్లో ఈ డ్రైవ్ ద్వారా రూ. 139 కోట్లు వసూలు చేయగలిగారు. మరో రూ. 111 కోట్లు వడ్డీతో కలిపి మొత్తం రూ. 130 కోట్ల వరకు బకాయిలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి.నాబార్డు, టెస్కాబ్ వంటి సంస్థల నుంచి డీసీసీబీ రుణాలు తెచ్చి ఖాతాదారులకు లోన్లు ఇచ్చింది. తిరిగి ఆ సంస్థలకు చెల్లించాలంటే రుణగ్రహీతల నుంచి బకాయిలు చెల్లించాల్సిందే. ఈ రికవరీ కోసం బ్యాంకు వ్యూహాత్మకంగా ఆలోచనలు చేస్తున్నది. మొండి బకాయిల కోసం ప్రత్యేక రాయితీలు అవకాశాలు ఇస్తున్నది. జూన్ చివరి వరకు వన్‌టైం సెటిల్‌మెంట్‌కు అవకాశం ఇచ్చింది. కానీ, ఈ అవకాశాన్ని కూడా కొందరు వినియోగించుకోవడం లేదు. ఇందులో రుణమాఫీ కోసం ఆశగా ఎదురుచూస్తున్న రైతులు కూడా ఇందులో ఉన్నారు. రుణమాఫీ స్వల్పకాలిక రుణాలకు మాత్రమే వర్తించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

# మండుతున్న కూరల ధరలు

హైదరాబాద్: ఏమే.. ఓ రెండు వందలు ఇవ్వు మార్కెట్ కు వెళ్లివస్తా.. ఇంకో వంద ఎక్కువ ఇవ్వు ఏమైనా ఫ్రూట్స్ తీసుకొని వస్తాను అంటే భార్య పప్పు డబ్బాలో దాచిన డబ్బులు ఇచ్చేది. ఓ వారం మొత్తం సరిపడా కూరగాయలు వచ్చేవి. రెండు మూడు వందల్లో వారం సరిపడ కూరగాయలు వస్తే.. ఇప్పుడు రెండు రోజులకు కూడా సరిపడా కూరగాయలు వచ్చేలా లేవు. ఐదు వందలు తీసుకొని మార్కెట్ కు వెళ్తే వామ్మో ఇప్పుడే వచ్చామే అప్పుడే పర్స్ ఖాళీ అయిందా? ఇంటికి వెళ్తే నా పెళ్లం ఈ డబ్బులు నేనే ఏదో చేశాను అనుకుంటది అని భయపడే పరిస్థితి తెచ్చాయి కూరగాయలు.కాస్త చదవడానికి మీకు ఎలా అనిపించినా.. నిజంగా ఇదే కదా ప్రస్తుతం కూరగాయల వల్ల మీ పరిస్థితి. రూ. 500 తీసుకొని వెళ్తే ఐదు కూరగాయలు కూడా రావడం లేదు. టమాట రూ. 100 మిర్చి రూ. 100 ఇంకే రూ. 200 ఇక్కడే అయిపాయే. మరి మిగిలిన కూరగాయలు తీసుకొనేది ఎలా అని ముక్కున వేలు వేసుకొని వచ్చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సరైన వర్షాలు పడటం లేదు. ఇప్పటి కీ ఎండలు మండుతున్నాయి. దీనితో కూరగాయల సాగు పైనా ప్రభావం చాలా పడింది. దీంతో కూరగాయలు మార్కెట్ లోకి తక్కువ వస్తున్నాయి.చాలా చోట్ల భూగర్భ జలాలు అడుగంటిపోయాయి గణనీయంగా కూరగాయల దిగుబడి తగ్గింది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్ లో అన్ని రకాల కూరగాయాల ధరలు నలభై శాతం పెరిగాయి.. పచ్చి మిర్చి కిలోకి వంద, చిక్కుడు కిలో కి నూట ఇరవై, క్యారెట్ వంద, కాకరకాయ తొంభై , కాలిఫ్లవర్ ఎనభై, అకుకూరలు కిలోకి డెబ్బై గా ఉంటే మార్కెట్ రూ. 500 లతో అవుతుంది అంటారా?? గతంలో మూడు వందల రూపాయల కూరగాయలు కొనుగోలు చెస్తే వారం రోజులకి సరిపడేది కదా. కానీ.. ఇప్పుడు కనీసం రెండు రోజులకి కూడ సరిపోవడం లేదు కదా..ఈధరలు మరింత పెరిగే అవకాశం వుందంటున్నారు వ్యాపారస్థులు. కొత్త పంట చేతికి వస్తే సామాన్యుడి జేబు నిండుగా ఉంటూనే కూరగాయల సంచి కూడా నిండుగా ఉంటుంది. లేదా జేబు ఖాళీనే, సంచి ఖాళీనే. మొత్తం మీద ఇప్పటికే ఎండ తీవ్రత ఉంది. దీంతో కొత్త పంట సాగు చేయడం కష్టమే. వర్షాలు కొట్టకపోతే కూరగాయల ధరలు మరింత పెరిగే అవకాశం కూడా ఉంది. సో కాస్త గుండె పదిలం చేసుకోండి.

# పార్టీ ప్రక్షాళనకు గులాబీ రెడీ

హైదరాబాద్: రోజురోజుకూ గులాబీ పార్టీ కార్యకర్తలలో ఆందోళన పెరిగిపోతోంది. అసెంబ్లీ తర్వాత కొద్దో గొప్పో పుంజుకుంటుంది పార్టీ అని భావించిన నేతలకు జీరో ఫలితాలను చూసి జీర్ణించుకోలేక పోతున్నారు. కనీసం ఓటమికి కారణాలు కూడా విశ్లేషించుకునే పరిస్థితిలో లేని పార్టీ అగ్ర నేతల వ్యవహార శైలితో ఇక పార్టీ మార్పు తప్ప వేరే గత్యంతరం లేని పరిస్థితికి వచ్చారు. గులాబీ పార్టీ బాస్ కేసీఆర్ కూడా ఎన్నడూ లేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితిలో పార్టీని, క్యాడర్ ని చేయిజారకుండా చూసుకోవాల్సిన బాధ్యత తనపైనే ఉంది. అందుకనే బీఆర్ఎస్ ను బతికించుకునే పనిలో ఉన్నారని సమాచారం.రెండు పర్యాయాలు తెలంగాణను ఏకచ్ఛత్రాధిపత్యంగా పరిపాలించిన నేత కేసీఆర్. ఇన్నాళ్లూ ఆయన చెప్పిందే వేదం.. ఆయన మాటే శాసనం గా ఉండేది. ఇప్పుడు కార్యకర్తలు కనీసం కేసీఆర్ ను సైతం లెక్కచేయని పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితిలో కేసీఆర్ బిగ్ స్కెచ్ వేసే పనిలో ఉన్నారు. పార్టీని బతికించుకోవాలంటే కేవలం నాయకత్వ మార్పు తప్ప వేరే దారి కనబడటం లేదు. అంటే కారు ఓనర్ కేసీఆర్ అయినా దానిని నడిపించే సమర్థుడైన డ్రైవర్ కోసం వెదికే పనిలో ఉన్నట్లు సమాచారం. అయితే కేసీఆర్ ఈ సారి పార్టీ కీలక మీటింగ్ పెట్టి తన మనసులోని ఈ నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ పండితులు అంటున్నారు.కేసీఆర్ ఒక వేళ ఇలాంటి నిర్ణయమే తీసుకుంటే కేసీఆర్ తర్వాత పార్టీని నడిపించే నాయకుడు ఎవరు కెటీఆర్ అని కొందరు, హరీష్ రావు అని మరికొందరు ఊహాగానాలు చేస్తున్నారు. అయితే ఇందుకు కేసీఆర్ సుముఖంగా లేరని తెలుస్తోంది. ఇప్పటికే కుటుంబ పార్టీగా ముద్ర వేయించుకున్న బీఆర్ఎస్ పార్టీకి ఇలాంటి నిర్ణయాలతో లాభం ఉండకపోగా నష్టం ఎక్కువగా ఉందని కేసీఆర్ భావిస్తున్నారట. ఒకప్పుడు దళితుడిని ముఖ్యమంత్రి ని చేస్తా అని చెప్పిన కేసీఆర్ తన మాట నిలబెట్టుకోకపోవడం కూడా పార్టీ ఓటమికి కారణంగా భావిస్తున్నారు. ఇప్పుడు కూడా పార్టీని తన కంట్రోల్ లోనే ఉంచుకుని కేవలం అధ్యక్ష పదవిని ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందిన నేతకు అప్పగించాలని భావిస్తున్నారట కేసీఆర్.అత్యధిక స్థానాల్లో క్రాస్ ఓటింగ్ చేయటం ద్వారా గులాబీ పార్టీ ఎనిమిది సీట్లలో గెలవటానికి 'కమలానికి' దోహదపడిందనే అపవాదును మూటగట్టుకుంది. ఇలాంటి వైఫల్యాలన్నింటి నుంచి గట్టెక్కాలని భావించారో ఏమోగానీ?బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ ప్రక్షాళనకు నడుం బిగించారు.ఒకవేళ ఆయనకు పార్టీ పగ్గాలు అప్పజెబితే దళిత సామాజిక వర్గానికి చెందిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ప్రధాన కార్యదర్శి పదవిని అప్పగించాలని కేసీఆర్ భావిస్తున్నట్టు సమాచారం. దళితుణ్ని ముఖ్యమంత్రి చేస్తానన్న ఆయన, ఆ మాటను నిలబెట్టుకోలేదన్న అపవాదు కూడా ఉంది. ఈ క్రమంలో ప్రవీణ్ కుమార్‌నే అధ్యక్ష స్థానంలో కూర్చోబెడితే 'ఉభయ తారకం'గా ఉంటుందనే చర్చ కూడా కారు పార్టీలో జోరందుకుంది. ఈ విషయంపై కూడా కేసీఆర్ దృష్టి సారించినట్టు విశ్వసనీయ సమాచారం. ఇలా ముందుకెళితే గతంలో ఉన్న మచ్చను పోగొట్టుకోవచ్చు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను మళ్లీ దగ్గర చేసుకోవచ్చనే వ్యూహంతో కేసీఆర్ ఉన్నట్టు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**90 పోలవరంతో తెలంగాణకు ఇబ్బందులు**

హైదరాబాద్, జూన్ 18, (న్యూస్ పల్స్)

ఏపీలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఏళ్ల తరబడి నిర్మాణ దశలో ఉన్న పోలవరం ప్రాజెక్టు గురించి తెలంగాణ జనసమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ ప్రాజెక్టు నిర్మాణం కనుక పూర్తి అయితే తెలంగాణలో ఉన్న భద్రాద్రి పవర్ ప్లాంట్ ముంపునకు గురవుతుందని ప్రొఫెసర్ కోదండరాం వ్యాఖ్యలు చేశారు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకోకుండా అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్.. భద్రాద్రి, యాదాద్రి పవర్ ప్లాంట్‌లకు రూపకల్పన చేశారని విమర్శించారు. తెలంగాణ చీకట్లలో ఉందని అంటూ కేసీఆర్ రూ.వందల కోట్లను ఆయా ప్రాజెక్టుల కోసం వెచ్చించారని గుర్తు చేశారు. తద్వారా రూ.వందల కోట్లు నష్టం జరుగుతోందని చెప్పారు. విద్యుత్ రంగం అభివృద్ధి పేరుతో కేసీఆర్ నిబంధనలను ఉల్లంఘించారని విమర్శించారు. ఆ సమయంలో ఓవైపు కేంద్ర ప్రభుత్వం చెబుతున్నా.. కేసీఆర్ తొందర పాటు నిర్ణయం వల్ల ఛత్తీస్ గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. కనీస జాగ్రత్తలు తీసుకోకుండా భద్రాద్రి, యాదాద్రి థర్మల్ పవర్ కేంద్రాలు ఏర్పాటు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా థర్మల్ విద్యుత్ కేంద్రాలను నిబంధనల ప్రకారం డిజైన్ చేయకపోవడం వల్ల.. ప్రాజెక్టు పూర్తి కాగానే భద్రాద్రి పవర్ ప్లాంట్ మునుగుతుందని ప్రొఫెసర్ కోదండరామ్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అనుసరించిన పద్ధతి ఏ మాత్రం కరెక్టు కాదని.. ఆయన ఇప్పటికీ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆర్థిక పరమైన అంశాల్లో కూడా కేసీఆర్.. తన అనునాయులు సహా, మిత్రులైన వ్యాపారవేత్తలకే లాభం చేకూరేలా కేసీఆర్ నిర్ణయాలు ఉన్నాయని అన్నారు. టెక్నాలజీ అంశాల్లో ప్రభుత్వానికి నష్టం అని తెలిసి కూడా దాన్నే ఉపయోగించారని తెలిపారు. చట్టాన్ని, రాజ్యాంగ నీతిని తుంగలో తొక్కారని.. నిబంధనలు పాటించని వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తాము కమిషన్ ను కోరినట్లుగా కోదండరామ్ తెలిపారు. విచారణ కమిషన్ వేయడానికి ఎలాంటి ఆటంకాలు లేవని అన్నారు. అప్పిలేట్ ట్రిబ్యునల్ పరిధిలో లేవు కాబట్టి కమిషన్ వేయడానికి ఎలాంటి ఆటంకాలు రాలేదని తెలిపారు.

# కరీంనగర్ లో బూడిద రాజకీయం

కరీంనగర్, రామగుండం ఎన్టీపీసీ నుంచి వెలువడే బూడిద రవాణాకు సంబంధించి కాంగ్రెస్, బిఆర్ఎస్ బిజెపి నేతల మధ్య రోజురోజుకు మాటల యుద్ధం పెరుగుతోంది. బూడిద రవాణాలో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఓ పార్టీ ఆరోపిస్తుండగా.. రాజకీయ కక్షతోనే ఆరోపణలు చేస్తున్నారని మరో పార్టీ నేతలు విమర్శిస్తున్నారు.అక్రమ రవాణాతో పాటు ప్రతి రోజూ రూ. లక్షల్లో అవినీతి జరుగుతోందని, అందులో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హస్తం ఉందని బిఆర్ఎస్ కు చెందిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపణలు ఉమ్మడి జిల్లాలో చర్చకు దారి తీశాయి. తాను స్వయంగా కొన్ని లారీలను పట్టించినప్పటికీ రవాణా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే ఆరోపిస్తున్నారు.ఈ ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. కౌశిక్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారని, అధికారులు కేసులు నమోదు చేశారనే విషయాన్ని ఆధారాలతో చూపించారు. బూడిద తరలింపు వ్యవహారంలో తమ పార్టీకి సంబంధం లేదని చెప్పడానికి తాను చర్చకు సిద్ధమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ చార్జీ వొడితెల ప్రణబ్ సవాల్ విసిరారు. కౌశిక్ రెడ్డి చౌకబారు ఆరోపణలను ఆధారాలతో నిరూపించకపోతే కోర్టుకు ఈడుస్తామని మానకొండూరు ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ హెచ్చరించారు. చిల్లర బుద్ధి మానుకుని హుజురాబాద్ ప్రజలకు సేవ చెయ్యాలని సూచించారు.ఎన్టీపిసి కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున దమ్ముంటే బీజేపీని ప్రశ్నించాలని సూచించారు. కమిషన్ల కోసమే అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నాడని విమర్శించారు. శవరాజకీయాలు చేసే కౌశిక్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక అక్రమ దందాతో అందినకాడికి దండుకుని అక్రమ సంపాదనకు రుచి మరిగిన కౌశిక్ రెడ్డి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అవినీతికి తావులేనందున ఫ్లై యాష్ బూడిద అక్రమ రవాణా చేస్తున్నారని పనికిమాలిన ఆరోపణలు చేస్తున్నాడని విమర్శించారు.బూడిద రవాణా విషయంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమ కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఆరోపణలు చేశారు. తాజాగా అదే అంశం చుట్టూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలు సాగుతున్నాయి. ఆ రెండు పార్టీల మధ్య ఆరోపణలు కేవలం బూడిద రవాణాలో కమీషన్ ల కోసమేనని బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆరోపించారు. రాజకీయ పార్టీల నేతల మధ్య ఆరోపణలు విమర్శలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.రామగుండంలోని బొగ్గు ఆధారిత ఎన్టీపీసీ విద్యుత్తు పరిశ్రమ నుంచి వెలువడే తడి, పొడి బూడిదను పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందనపల్లిలోని ప్రత్యేక చెరువులో నింపుతారు. 500 ఎకరాల్లో ఉన్న ఈ చెరువులో ప్రతి రోజూ టన్నుల కొద్దీ బూడిదను డంప్ చేస్తారు. ఇక్కడి బూడిదను రహదారుల నిర్మాణానికి, ఇటుకల తయారీకి వినియోగిస్తారు.ఎప్పటికప్పుడు తరలించేందుకు టెండర్లు పిలుస్తారు. కాగా లారీలో గరిష్ఠంగా 40 టన్నుల బూడిదను తీసుకెళ్లాల్సి ఉండగా, పక్కలకు చెక్కలు కట్టి అదనంగా మరో 15 నుంచి 20 టన్నులు రవాణా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే రవాణా చేసే లారీకి తప్పనిసరిగా నంబరు ఉండాలి. కానీ నంబరు ప్లేటు లేని వాహనాల్లో యథేచ్ఛగా తరలిస్తూ కొందరు అవినీతికి పాల్పడుతున్నారనే విమర్శలున్నాయి.నిబంధనలకు విరుద్ధంగా బూడిద రవాణా జరుగుతోందని, ఇందుకు లెక్కా పత్రం ఉండటంలేదనే విమర్శలున్నాయి. పెద్దపల్లి జిల్లాలోని పలు ఇటుక బట్టీలకు, క్వారీల్లో గుంతలు పూడ్చేందుకు కూడా బూడిదను వినియోగిస్తున్న దాఖలాలున్నాయి. అలాగే ఎక్కడ పడితే అక్కడ బూడిద నిల్వలు కనిపి స్తుండగా, ఇది చెరువు నుంచి అక్రమంగా తరలించినదేనంటూ పలువురు గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన సందర్భాలున్నాయి.ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే బూడిద తరలింపు వ్యవహారంపై రవాణా శాఖ అధికారులు పక్కాగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది.

తరలింపు కేంద్రం వద్ద సీసీ కెమెరాల నిఘాతో పాటు రోజూవారీగా ఎన్ని వాహనాలు వెళ్తున్నాయనే విషయమై వివరాలు పక్కాగా ఉంటేనే బూడిద రవాణా ప్రక్రియ పారదర్శకంగా సాగే వీలుంది. అంతేకాకుండా వాహనాలను మార్గమధ్యంలో తనిఖీలు చేయడం వల్ల అక్రమాలకు అడ్డుకట్ట వేసే అవకాశముంది.మోతాదు కంటే అధిక పరిమాణంలో సరఫరా చేస్తుండటంతో లారీల వెనుక ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు అవస్థలు పడుతున్నారు.

# సెంట్రల్ కరప్షన్ స్టేషన్....

హైదరాబాద్ : హైదరాబాద్ పోలీస్ విభాగంలో అత్యంత కీలకమైనది సిసిఎస్ విభాగం. ఇందులో కోట్ల రూపాయల స్కామ్?కు పాల్పడిన కేసులో దర్యాప్తు జరుగుతోంది. సీసీఎస్ కేంద్రంగా సాగుతున్న దందాలను చూస్తుంటే అవినీతికి అడ్డూ అదుపు లేదనిపిస్తోంది. పోలీస్ శాఖలో వందల కోట్ల స్కాం ఫైల్స్ మిస్ అవుతున్నాయి. అందుకు సీసీఎస్ పోలీస్ స్టేషన్ అడ్డాగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అవినీతికి అలవాటు పడ్డ అధికారులు వాటిని మిస్ యూజ్ చేస్తున్నారు. చార్జిషీట్ వేయడంలో అలస్యం చేస్తూ, కోట్ల రూపాయల లంచం తీసుకుంటున్నారు. కేసును వీక్ చేయడానికి ఓ లెక్క, తప్పించడానికి మరో లెక్క, ఇలా అవినీతిని పంచుకుంటున్నారు. ట్విస్ట్ ఏంటంటే, బాధితుల తరుపున కూడా డబ్బులు తీసుకోవడం ఇక్కడి స్పెషల్. అందుకే ఏసీపీ ఉమామహేశ్వర్ రావు విచారణలో ఎన్నో విషయాలు బట్టబయలు అయ్యాయి. అల్వాల్ ఏరియాలో దొరికిన 30 లక్షలు ఓ ఎస్పీ స్థాయి అధికారివి అని తెలిసింది. సందీప్ అనే అధికారికి ఈయనకు మధ్య బినామీ లావాదేవీలు ఉన్నాయి. ఈయన కాప్టీ ఏరియాలో డీసీపీగా చేయడం, కేసులు వస్తే, అక్కడ నుంచి హైదరాబాద్ సీసీఎస్‌కి వెళ్లడం, అక్కడ రాయబారం నడిపించడం లాంటివి ఎన్నో జరిగాయని పోలీసుల విచారణలో తేలింది. కోట్లాది రూపాయలు తీసుకుని సెటిల్మెంట్స్ చేయడమే పనిగా ఇన్నాళ్లూ సీసీఎస్‌ని వాడుకున్న అధికారులు ఉన్నారంటే పోలీస్ వ్యవస్థ ఎంతగా దిగజారిందో అర్థమవుతోంది. ఇటీవల కాలంలో వరుసగా రియల్ ఎస్టేట్ ఫ్రాడ్లు, ఫ్రీ లాంచ్ ఆఫర్ మోసాల పేరుతో జరుగుతున్న వేలకోట్ల రూపాయల స్కాములకు సంబంధించిన దర్యాప్తు సీసీఎస్ అధికారులు చేస్తున్నారు. ఈ క్రమంలో తమకు న్యాయం చేస్తారని వందల మంది బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్న తరుణంలో కొందరు పోలీస్ అధికారులు తప్పుదోవ పడుతున్నారు. ఏకంగా బాధితుల దగ్గరే చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఫలితంగా పోలీసుల చర్య చూసి బాధితులు న్యాయం కోసం వెళ్లి అన్యాయం అయిపోయామంటూ లబోదిబోమంటున్నారు. సిసిఎస్ లో ఇటీవల వరుసగా జరుగుతున్న ఘటనలే ఇందుకు నిదర్శనం. సాహితీఇన్ఫ్రాస్ట్ స్కామ్ తో పాటు పలు రకాల ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ కేసులను సిసిఎస్ విభాగంలోని అన్ని టీములు దర్యాప్తు చేస్తున్నాయి. వేలకోట్ల రూపాయలతో ముడిపడి ఉన్న కేసులు కావటంతో దర్యాప్తు పూర్తి చేసేందుకు సహజంగానే సమయం పడుతుంది. దీన్ని క్యాష్ చేసుకునేందుకు కొందరు పోలీస్ అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఏదో ఒక కారణం చెప్పి బాధితుల దగ్గర నుండి డబ్బులు కోరుతున్నారు. మరికొన్ని ప్రాపర్టీకి సంబంధించిన వ్యవహారాల్లో ఇద్దరి మధ్య సెటిల్మెంట్ చేసేందుకు ప్రయత్నిస్తూ కోట్ల రూపాయలు తమ వెనుక వేసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల కాలంలో వరుసగా అవినీతి అధికారుల భరతం పడుతున్నారు ఏసీబీ అధికారులు. ఒకవైపు ఏసీబీ దూకుడు చూసైనా సిసిఎస్?లో ఉన్న కొందరు అధికారుల తీరులో ఎలాంటి మార్పు రాలేదు. యదేచ్ఛగా బాధితుల నుండి కోట్ల రూపాయల డబ్బులు లంచం రూపంలో స్వీకరిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం సిసిఎస్ ఏసిపిగా ఉన్న ఉమామహేశ్వరరావు వ్యవహారం అందరికీ తెలిసిందే. కీలకమైన కేసుల దర్యాప్తు చేస్తున్న అధికారిగా ఉన్న ఉమామహేశ్వరరావు ఇంటిపై ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. అతనికి మించి అక్రమాస్తులకు కూడా పెట్టుకున్నారు అనే ఆరోపణలతో ఆయనను ఏసిబి అరెస్టు చేసింది. ఇక తాజాగా ఒక సివిల్ వివాదంలో సిసిఎస్ పోలీసులు తల దూర్చారు. ఇరు పార్టీలు సెటిల్ చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిసిన కేసు నమోదు చేశారు. కేసు క్లోజ్ చేయాలంటే 15 లక్షల రూపాయలు ఇవ్వాలని సిసిఎస్ ఇన్స్పెక్టర్ సుధాకర్ డిమాండ్ చేశాడు. లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్?గా ఏసీబీ అధికారులు పట్టుకునే ప్రయత్నం చేయగా ఆయన పరుగులు తీశాడు. ఏకంగా మెయిన్ రోడ్డులోనే ఇంత భారీ మొత్తంలో లంచాన్ని స్వీకరించేందుకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ సిద్ధమయ్యాడు. ఇలా కీలక కేసులు దర్యాప్తు చేస్తున్న సిసిఎస్ విభాగంలో అధికారులు అవినీతి బాట పట్టడం ప్రజల్లో గందరగోళానికి గురిచేస్తుంది. సెంట్రల్ క్రైమ్ స్టేషన్ కాస్త సెంట్రల్ కరప్షన్ స్టేషన్?గా మారిందనే విమర్శలు వస్తున్నాయి. దీంతో తమకు న్యాయం జరుగుతుందో లేదో అనే ఆందోళనలో బాధితులు ఉన్నారు. సిసిఎస్ మాజీ ఏసిపి ఉమామహేశ్వరరావు సిసిఎస్?లో అన్నీతానై నడిపించాడు. కీలక కేసులు మొత్తం తన దగ్గరికి వచ్చేలా పావులు కదిపాడు. ఇక ఆయన బాటలోనే మరి కొంతమంది అధికారులు అవినీతిమయంగా ఉన్నట్లు ఏసీబీ దర్యాప్తులో బయటపడింది. సిసిఎస్ ఇన్స్పెక్టర్ సుధాకర్ కేసులోనూ ఏసీపీలపై ఆరోపణలు వస్తున్నాయి. సుధాకర్ పైస్థాయి అధికారిగా ఉన్న ఏసీపీ రామ్ రెడ్డి పైన ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. సీపీ శ్రీనివాస్ రెడ్డి, డీసీపీ శ్వేత హానెస్ట్‌గా ఉంటే సరిపోదు. కిందిస్థాయి సిబ్బందిని అలర్ట్ చేసి హానెస్ట్‌గా ఉంచాలనే మాట వినిపిస్తోంది. మొన్న ఏసీపీ ఉమామహేశ్వర్ రావు, ఇప్పుడు ఇన్స్పెక్టర్ సుధాకర్, తర్వాత మరో అధికారి, ఇలా లంచాలు మేస్తూ పోతే ఎలా? ఉన్నతాధికారులు ఇలాంటి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలనే సూచన సర్వత్రా వినిపిస్తోంది. బాధితుడు దగ్గర దొరికిన ఫోన్ రికార్డింగ్లో తన పైస్థాయి అధికారులకు కూడా ఇవ్వాల్సిందిగా ఇన్స్పెక్టర్ మాట్లాడిన కాల్ రికార్డింగ్?ను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇదే వ్యవహారంలో ఏసీపీ రామ్ రెడ్డిని సైతం ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు.

# కమ్యూనిస్టు పార్టీ ద్వారానే దళితులకు ధైర్యం వచ్చింది

## కూనమనేని సాంబశివరావు

యాదాద్రి: ఈ దేశంలో దళితులకు కమ్యూనిస్టు పార్టీ ద్వారానే ధైర్యం వచ్చిందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమినేని సాంబశివరావు గారు అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో నిర్వహిస్తున్న దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను మంగళవారం రోజు ఆయన ప్రారంభించి మాట్లాడాతూ ఈ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సమాజంలో దళితులపై ఇంకా వివక్ష కొనసాగుతుందని ఆ వివక్ష పోవాలంటే లాల్ నీల్ ఒక్కటే మార్గమని ఆ ధైర్యాన్ని ఇచ్చేది మార్క్సిజం అంబేద్కర్ సిద్ధాంతం ఒకటేనని అన్నారు ఈ సమాజంలో సంపదను సృష్టించే శ్రమైక జీవన విధానంలో మమేకమైన వారే దళితులని సమాజం శ్రమదార అభివృద్ధి జరుగుతుందని తెలిపారు రాజ్యాంగంలో అనేక రకాల హక్కులను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పొందుపరచారని ఆ హక్కులన్నీ సాధించడం కోసం పోరాటం ఒక్కటే మార్గమని ఆ పోరాట మార్గంలో కమ్యూనిజం అంబేద్కర్ ఇజం ఆచరించడం ద్వారా పోరాటంలో విజయం సాధిస్తామని అన్నారు వివక్ష లేని సమాజం సాధించడం కోసం వర్గాలు లేని సమాజాన్ని సాధించడం కోసం మార్క్స్ చూపించిన వర్గ పోరాటం సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ చూపించిన కుల రహిత సమాజాన్ని సాధించడం కోసం దళిత హక్కుల పోరాట సమితి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు మూడు రోజులు సాగే ఈ శిక్షణ తరగతులు దళిత సమాజం మార్పు కోసం దోహదపడతాయని ఆశించారు దేశంలో మతోన్మాదం కులం మాదం పెరుగుతున్న ఈ సందర్భంలో సహజంగానే మతం అనే ఒక మత్తు సమాజంలో చొచ్చుకుపోయిందని దాన్ని తొలగించడంలో కమ్యూనిస్టుల పాత్ర ఎంత ఉందో అంబేద్కర్ వారసుల పాత్ర అంతే ఉందని అంబేద్కర్ మార్క్స్ వారసులుగా దళిత హక్కుల పోరాట సమితి కార్యకర్తలుగా సమాజం మార్పు దిశగా మనమంతా ప్రయాణించాలని కోరారు గత కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తీసుకువచ్చిందని గత ప్రభుత్వంలో పదిహేనులుగా సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లాయని అలా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు పౌరులపై ఉందని అన్నారు. అదేవిధంగా విద్య ఉపాధి వైద్యం అవకాశాలను ప్రభుత్వం ఉచితంగా కల్పించిన నాడే వివక్ష అనేది పోతుందని వివక్ష లేని చదువులు కోసం కామన్ స్కూల్ విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు ఈ రోజుల్లో కూడా ఇంకా వివక్ష కొనసాగుతుందని ఆ వివక్షపూరిత సమాజాన్ని మార్చడంలో దళిత హక్కుల పోరాట సమితి కార్యకర్తలు కంకణబద్ధులై ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు దేశంలో మోడీ ప్రభుత్వం లో అనేక రాష్ట్రాలలో ఎస్సీ లపై అనేక రకాల దాడులు జరుగుతున్నాయని మతోన్మాద సంఘ పరివారశక్తులను ఎదుర్కోవడంలో అంబేద్కర్ మార్క్స్ సిద్ధాంతం జోడించి ఉద్యమాలు నడపాల్సిన అవసరం ఉందని ఆ ఉద్యమంలో కమ్యూనిస్టులు దళితులు భాగస్వామ్యంతో ముందుకు నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు,డి హెచ్ పి ఎస్ గౌరవ అధ్యక్షులు కె ఏసురత్నం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శిలు యానాల దామోదర్ రెడ్డి,బోనగల సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలి

**గ్రామ, మండల స్థాయిలో వరద సహాయక చర్యల కమిటీలు ఏర్పాటు**

**ప్రతి గ్రామంలో మొబైల్**

**ప్రణాళిక బద్ధంగా వరదల బారినుండి ప్రజలను రక్షించాలి**

**వరదలు, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




జయశంకర్ భూపాలపల్లి: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. వర్షాలు, వరదలు సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. గత సంవత్సరం సాధారణ కంటే ఎక్కువ వర్షాలు కురవడం వల్ల వరదలు వల్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. జిల్లాకు నలు వైపులా వాగులు ఒక వైపు గోదావరి నది ఉందని ఎగువ కురిసిన వర్షాలకు ఉధృతం గా వరదలు సంభవిస్తాయని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండలాలలో గత మూడు సంవత్సరాలుగా వర్ష పాతం నమోదైన ప్రాంతాలను గుర్తించి నివేదికలు తయారు చేయాలని తెలిపారు. మండల స్థాయి అధికారులతో, జిల్లా స్థాయి అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి వరదలు సంభవించినప్పుడు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టే విధంగా సిద్ధంగా ఉండాలాన్నారు. గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీ లు అందుబాటులో ఉండాలని గ్రామ స్థాయిలో మొబైల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని, గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీలు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాక్య సభ్యులు, రేషన్ డీలర్లను, యువతను
సమన్వయ పరుస్తూ ప్రణాళిక బద్ధంగా గ్రామాలలో వరద ఉధృతి కి కారణమయ్యే ప్రాంతాలు, గుర్తించాలని సూచించారు. చెరువుల పటిష్టతపై 15 రోజుల్లోగా నివేదిక అందించాలని అన్నారు. గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటల మత్తడీల వద్ద అడ్డంకులు లేకుండా చూడాలని వరదలు వస్తే నీరు వెళ్ళడానికి అడ్డుపడి చెరువులు తెగిపోయే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ప్రభావం ఉంటుందని తెలిపారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులపైకి నీరు చేరిన మార్గాలలోను, పొంగుతున్న వాగులు దాటకుండా పటిష్ఠ నియంత్రణకు పోలీస్ సహాయంతో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. రహదారిపై రవాణా నియంత్రణకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో పునరావాస కేంద్రాలకు ఏర్పాట్లు చేయాలని, పునరావాస కేంద్రాలలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని వరదలు సంభవించినప్పుడు ట్రాక్టర్లు, జేసిబిల సేవలను వినియోగించాలని తెలిపారు. వరదల సమయంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గర్భిణీ స్త్రీలు, ఆత్యవసవర చికిత్స పొందుతున్న రోగులను గుర్తించి ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలన్నారు. గోదావరి పరివాహక గ్రామాలలో గోదావరి పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. హాస్టళ్లు, గురుకుల పాఠశాలల విద్యార్థులకు వర్షాకాలంలో మందులు, ఆహారం, మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల చికిత్సకు అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పంచాయితీ సెక్రటరీ లు గ్రామాలలో శిధిలావస్థలో ఉన్న ఇళ్లను, వంగిన విద్యుత్ పోల్స్, అలాగే పడిపోయే దశలో ఉన్న చెట్లు గుర్తించి తొలగించాలని అన్నారు. వరదల ముంపుకు గురైన ప్రాంతాలలో అత్యవసర వైద్య సేవలు అందించాలని, నిరంతరాయంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి బ్లీచింగ్ చేయాలని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు చెరువు కట్టలను పరిశీలించి వరదల సమయంలో తెగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. వరదలు సమయంలో పశువుల కాపరులు, రైతులు చెరువులు కాలువలు దాటి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండాలని అన్నారు. అత్యవసర పరిస్థితులలో 24 గంటలు పని చేయు విధంగా జిల్లా స్థాయిలో కంట్రోల్ రూము ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ, మండల, జిల్లా అధికారులు అత్యవసర సేవలకు గాను. కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి గ్రామ పంచాయతీలో ఫాగింగ్ మిషన్లు ఉండాలని ప్రతి రోజు గ్రామ పంచాయితీల్లో ఫాగింగ్ చేయించాలని అన్నారు.
నీరు కలుషితం కాకుండా చూడాలని, మంచి నీటి పైపులను పరిశీలించి మరమ్మతులు చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలోని ప్రధాన కూడళ్లలో, గ్రామ పంచాయితీలలో వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహనకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి చెరువు దగ్గర సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని చెరువుల స్టోరేజ్ వివరాలను ఎప్పటికప్పుడు పై అధికారులకు తెలియపరచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.
త్రాగునీరు కలుషితం కాకుండా పంచాయితీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ శాఖలు సమన్వయంతో పని చేసి నీరు కలుషితం కాకుండా ఫ్లోరో స్కోప్ ద్వారా మంచి నీటి పరీక్షలు నిర్వహించాలని అన్నారు. గత సంవత్సరం వర్షాల వల్ల పంచాయితి రాజ్ , ఆర్ అండ్ బి శాఖల పరిధిలో దెబ్బతిన్న రోడ్లను మరమత్తులను చేయించడం జరిగిందని, మండలాల వారీగా లో లెవల్ వంతెనల వివరాలు ప్రమాద కర రోడ్ల వివరాల నివేదిక అందించాలని అక్కడ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పశు సంవర్ధక శాక ద్వారా వానాకాలంలో పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని వర్షాలు కురిసినప్పుడు పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.
వర్షాలు కురిసే సమయానికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించాలని, మత్స్య శాఖ ద్వారా జాలరులను , మత్య కారులను ప్రతి గ్రామాలలో అందుబాటులో ఉంచాలని అన్నారు. వరదలు సంభవించినప్పుడు వారితో సహాయ చర్యలు చేపట్టాలని,
వారికి లైఫ్ జాకెట్లు, తెప్పలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపాల్టీ పరిధిలో రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్డు పక్కన ఉన్న వంగి ఉన్న చెట్లు కొమ్మలను తొలగించాలని, ప్రతి రోజు ఫాగింగ్ చేయించాలని దోమలు లేకుండా, నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. విద్యుత్తు శాఖ అధికారులు వర్షాలకు , గాలులు సంభవించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని శిధిలావస్థలో ఉన్న కరెంట్ పోల్సు , ట్రాన్స్ఫార్మలను గుర్తించాలని, చెట్ల కింద ఉన్న కరెంట్ వైర్లను గుర్తించాలని పంట పొలాల లో , రోడ్లపై కిందకి వేలాడే కరెంట్ వైర్లను గుర్తించి మరమ్మత్తులు చేయాలని, అతి పెద్ద వరదలు సంభవించి కరెంట్ పోతే తిరిగి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారులు అన్నీ శాఖల అధికారులను సమన్వయ పరుస్తూ సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లో వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలని తెలిపారు.
ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ గత సంవత్సరం భూపాలపల్లి జిల్లాలో కేవలం మూడు గంటల్లోనే ఎక్కువ వర్షపాతం నమోదయి వరదలు సంభవించాయని వరదల్లో అన్ని శాఖల అధికారులు చాలా కీలకంగా పని చేశారని అన్నారు.
జిల్లాలో ప్రత్యేకంగా ఒక స్పీడ్ బోట్ ను 10 మంది శిక్షణా కల్గిన సిబ్బందిని నియమించామని అత్యవసర సమయంలో ఉపయోగిస్తామన్నారు. ఎలాంటి అత్యవసరమైన పోలీసు శాఖ సహకరిస్తుందని గ్రామ స్థాయిలో వరదల గురించి అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సేవలకు పోలీసులు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్, పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పలు హాస్టల్స్ లో టాస్క్ ఫోర్స్ దాడులు

## కుళ్లిపోయిన ఆహార పదార్థాల స్వాధీనం

హైదరాబాద్: హైదరాబాద్ లో వర్కింగ్ మెన్, ఉమెన్స్ హాస్టల్స్ లో టాస్కోర్స్ దాడులు నిర్వహించింది. హాస్టళ్లలోని కిచెన్లో దారుణ పరిస్థితులను గుర్తించారు. కాలం చెల్లిన ఆహార వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. పాడైపోయిన వస్తువులతో ఆహారాన్ని తయారుచేస్తున్నట్లు నిర్ధారించారు. కిచెన్లో బల్లులు, బొద్దింకలు తిరుగుతున్నట్లు గుర్తించారు. మాదాపూర్, ఎస్సార్ నగర్, కూకట్పల్లి హాస్టళ్లలో సోదాలు చేసారు. హాస్టళ్ల నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారు.

# కరీంనగర్ బస్ స్టేషన్ లో పుట్టిన చిన్నారికి జీవితకాలం ఉచిత బస్ పాస్

## - డెలివరీ చేసి మానవత్వం చాటిన ఆర్టీసీ సిబ్బందికి ఘన సన్మానం

హైదరాబాద్: కరీంనగర్ బస్ స్టేషన్ లో పుట్టిన చిన్నారికి తమ బస్సుల్లో జీవిత కాలం ఉచితంగా ప్రయాణించేలా బస్ పాస్ ను అందిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) యాజమాన్యం ప్రకటించింది. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్ లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్ ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు.. ఈ ఆడపిల్లకు బర్త్ డే గిఫ్ట్ గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్ ను మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది. కరీంనగర్ బస్ స్టేషన్ లో పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణికి చీరను అడ్డుకట్టి కాన్పు చేసి మానవత్వం చాటిన తమ సిబ్బందిని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం హైదరాబాద్ బస్ భవన్ లో బుధవారం అభినందించింది. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ నెల 16న కూమారి అనే గర్భిణీ, తన భర్తతో కలిసి భద్రాచలం బస్సు కోసం కరీంనగర్ బస్ స్టేషన్ కు వచ్చారు. ఆమెకు బస్ స్టేషన్ లో నొప్పులు ఎక్కువయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన ఆర్టీసీ సిబ్బంది వెంటనే 108 కాల్ చేసి సమాచారం ఇచ్చారు. ఈ లోగా నొప్పులు ఎక్కువ కావడంతో.. ఆర్టీసీ మహిళా సిబ్బంది ముందుకు వచ్చారు. చీరలను అడ్డుపెట్టి నార్మల్ డెలివరీ చేయగా ఆడపిల్ల పుట్టింది. అనంతరం అంబులెన్స్ సాయంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తల్లిబిడ్డా క్షేమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి.. సకాలంలో కాన్పు చేసిన ఆర్టీసీ సిబ్బంది సైదమ్మ, లావణ్య, స్రవంతి, భవాని, రేణుక, రజనీ కృష్ణ, అంజయ్య సేవలను ఈ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మెచ్చుకున్నారు. ఆపద సమయంలో సేవాతర్పరతను ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం గొప్ప విషయమని అన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు.. వారి ఆపద సమయంలో తాము ఉన్నామని భరోసా కల్పిస్తుండటం అభినందనీయమని ప్రశంసించారు.. ఈ సన్మాన కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, చీఫ్ పర్సనల్ ఆఫీసర్ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి

హైదరాబాద్: తెలంగాణలో విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ కోరారు. మలక్ పేట కళ్యాణ్ నగర్ లో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ విద్య హక్కు చట్టం కింద ప్రతి ప్రైవేట్.కార్పొరేట్ పాఠశాలలో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా కేటాయించాలన్నారు.
ప్రభుత్వాలు ప్రైవేటీకరణకు ప్రోత్సహించడం వలన విద్యా వ్యాపారంగ మారిందని ఆరోపించారు. పిల్లలకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాల్సిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం వాటి పేరుతో వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. నర్సరీ నుంచి మొదలుకొని పదో తరగతి వరకు వేలాది రూపాయలు ఫీజులు వాళ్లే నిర్ణయించి వసూలు చేయడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు ఈ విషయంపై పట్టించుకోకపోవడం దారుణమన్నారు. విద్యాహక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకోరావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే తరగతుల వారీగా ఫీజు నిర్ణయించి అట్టి ఫీజులను నోటీసు బోర్డుపై ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలో డ్రస్సులు, పుస్తకాలు అమ్మే విధానాన్ని పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేశారు. కొత్త కొత్త బ్రాండ్ల పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తూ వేలాది రూపాయలు వసూలు చేసే కార్పొరేట్ సంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయిలో ఫీజులు నియంత్రణ కోసం ప్రత్యేక రెగ్యులేషన్ కౌన్సిల్ ఏర్పాటు చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం 20 నుంచి 50% ఫీజులు పెంచుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలన్నారు. ఒకే పేరుతో వందలాది బ్రాంచీలు పెడుతూ విద్య వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల అనుమతులు రద్దు చేయాలన్నారు. ఇరుకైన గదుల్లో సేఫ్టీ లేని విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వీటి అమలు కోసం ప్రభుత్వం కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి వినతి సమర్పించినట్లు స్పష్టం చేశారు.. ప్రభుత్వం స్పందించక పోతే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# మోడల్ స్కూలు హాస్టల్లో ఎఎన్ఎం పోస్టు ఖాళీ

టెక్మల్, జూన్ 21(తీన్మార్ న్యూస్): టెక్మాల్ మోడల్ స్కూలు హాస్టల్లో ఔట్ సోర్సింగ్ ఎఎన్ఎం పోస్టు ఖాళీ ఏర్పడిందని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బాలమణి తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణతతో పాటూ అర్హత పొందిన నర్సింగ్ కాలేజీలో ఎఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసి ఉండాలి. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 24 వ తేదీ లోగా టెక్మాల్ కేజీబీవి ఎస్ఓ కి దరఖాస్తు చేసుకోవాలనీ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# 'అతనొక్కడే నా లక్ష్యం కాదు.. భారత బౌలర్లను ఉతికారేస్తా'

టీ20 వరల్డ్ కప్‌లో తొలిసారి సూపర్ 8కు చేరిన అఫ్ఘనిస్థాన్ .. అజేయంగా దూసుకెళ్తున్న భారత్ జట్టుతో కీలక మ్యాచ్‌కు సిద్ధమైంది. కరీబియన్ గడ్డ మీద టీమిండియాకు రషీద్ ఖాన్ సారథ్యంలోని అఫ్ఘనిస్థాన్ జోరుకు చెక్ పెట్టాలనే పట్టుదలతో ఉంది. అయితే.. ఈ మ్యాచ్‌కు ముందు కాబూలీ జట్టు ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ నిప్పు రాజేశాడు. భారత బౌలర్లలో బుమ్రా ఒక్కడే తన లక్ష్యం కాదని, టీమిండియా ప్రతి బౌలర్‌ను టార్గెట్ చేస్తానని గుర్బాజ్ అన్నాడు. అంతేకాదు ఈసారి అఫ్ఘనిస్థాన్ జట్టు ట్రోఫీ గెలవాలనే కసితో ఆడుతోందని ఈ హిట్టర్ తెలిపాడు. 'నిజంగా చెప్తున్నా. నా టార్గెట్ బుమ్రా ఒక్కడే కాదు. భారత బౌలింగ్ యూనిట్ మొత్తాన్ని నేను ఉతికేయాలి అనుకుంటున్నా. ఎందుకంటే బుమ్రాతో పాటు ఐదుగురు బౌలింగ్ చేస్తారు. వాళ్లను నేను కచ్చితంగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఒకవేళ నాకు బుమ్రా ఓవర్లో షాట్ ఆడే చాన్స్ వస్తే అస్సలు వదులుకోను. బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్.. ఎవరైనా సరే నాకు అనువైన ప్రదేశాల్లో బంతి వేశారంటే దంచేస్తాను. ఒకవేళ నేను ఔట్ కావొచ్చు లేదా వాళ్లపై పై చేయి సాధించొచ్చు' అని గుర్బాజ్ మీడియా సమావేశంలో వెల్లడిచాడు. లీగ్ దశలో రషీద్ సేన విజయాల్లో గుర్బాజ్ కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ఇబ్రహీం జర్దాన్‌తో కలిసి శుభారంభాలు ఇస్తూ మిడిలార్డర్‌పై ఒత్తిడి తగ్గించాడు. టీమిండియాతో సూపర్ 8 ఫైట్‌లోనూ ధనాధన్ ఆడాలని గుర్బాజ్ భావిస్తున్నాడు.



ఆల్‌రౌండ్ షోతో.. వరల్డ్ కప్‌లో అఫ్ఘనిస్థాన్ ఆల్‌రౌండ్ షోతో అదరగొడుతోంది. పేసర్ ఫజల్ హక్ ఫారూఖీ వికెట్ల వేట కొనసాగిస్తుండగా.. స్పిన్నర్లు రషీద్, నూర్ అహ్మద్‌లు తిప్పేస్తున్నారు. ఇక ఛేదనరలో ఓపెనర్లు గుర్బాజ్, జర్దాన్, ఒమర్‌జాయ్, గుల్బదిన్‌లు వీరబాదుడు బాదుతున్నారు. దాంతో, అఫ్గన్ జట్టు వరుసగా ఉగాండా, న్యూజిలాండ్, పపువా న్యూ గినియా జట్లను ఓడించి సూపర్ 8కు అర్హత సాధించింది. సంచలనాలకు కేరాఫ్ అయిన కాబూలీ టీమ్.. ఈసారి భారత జట్టుకు షాకిస్తుందా? లేదా వరల్డ్ క్లాస్ బ్యాటర్ల జోరు.. బౌలర్ల దూకుడు ముందు చతికిలపడుతుందా? అనేది మరికొన్ని గంట్లలో తేలిపోనుంది. గురువారం రాత్రి 8 గంటలకు బార్బడోస్ వేదికగా భారత్, అఫ్గనిస్థాన్‌లు తలపడనున్నాయి.

# 'మిస్చెల్ స్టార్క్' నంబర్ 1.. వరల్డ్ కప్ చరిత్రలో ఒకేఒక్కడు

ఐసీసీ టోర్నీలో చెలరేగిపోయే ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ అరుదైన ఘనత సాధించాడు. ప్రపంచ కప్ చరిత్ర లో అత్యధిక వికెట్ల వీరుడిగా మిస్చెల్ స్టార్క్ చరిత్ర సృష్టించాడు.

శ్రీలంక వెటరన్ లసిత్ మలింగ పేరిట ఉన్న ఆల్‌టైమ్ రికార్డును స్టార్క్ బద్ధలు కొట్టాడు. అంటిగ్వా వేదికగా జరిగిన సూపర్ 8 తొలి పోరులో ఆసీస్ స్పీడ్‌గన్ ఈ మైలురాయికి చేరువయ్యాడు. బంగ్లాదేశ్ ఓపెనర్ తంజిద్ హసన్‌ను బౌల్డ్ చేసిన స్టార్క్ వన్డే, టీ20 వరల్డ్ కప్‌లలో 95 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. వన్డే ప్రపంచకప్‌లో 65, పొట్టి ఫార్మాట్‌లో ఈ పేసర్ 30 వికెట్లు తీశాడు. దాంతో, యార్కర్ కింగ్ మలింగ 94 వికెట్లతో రెండో స్థానానికి పడిపోయాడు. విభిన్నమైన బౌలింగ్ శైలితో మేటి బౌలర్‌గా ఎదిగిన మలింగ వన్డే వరల్డ్ కప్‌లో 56, టీ20 ప్రపంచ కప్‌లో 38 వికెట్లు పడగొట్టాడు. ఈ స్పీడ్‌స్టర్ స్టార్క్ దాటేశాడు.

వికెట్ల వీరులు వీళ్లే

ఐసీసీ ప్రధాన టోర్నీలైన వన్డే, టీ20 వరల్డ్ కప్‌లో అత్యధిక వికెట్ల వీరులు ఎవరంటే..? స్టార్క్ 95 వికెట్లతో టాప్‌లో ఉన్నాడు. మలింగ (94 వికెట్లు)



రెండో స్థానంలో నిలవగా.. బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకీబుల్ హసన్(43/49) 92 వికెట్లతో మూడో స్థానం దక్కించుకున్నాడు. ఇక న్యూజిలాండ్ స్టార్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ 87 వికెట్లు (53/34), శ్రీలంక లెజెండ్ ముత్తయ్య మురళీధరన్ 79 వికెట్లు(68/11)లు వరుసగా నాలుగు, ఐదో స్థానంలో కొనసాగుతున్నారు.

# ఫేవరెట్‌గా ఆస్ట్రేలియా

నేడు బంగ్లాదేశ్‌తో ఢీ

అంటిగువా: టి20 ప్రపంచకప్‌లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగే సూపర్8 మ్యాచ్‌కు ఆస్ట్రేలియా ఆత్మవిశ్వాసంతో సిద్ధమైంది. లీగ్ దశలో ఆస్ట్రేలియా ఆడిన నాలుగు మ్యాచుల్లోనూ గెలిచి అజేయంగా నిలిచింది. మరోవైపు బంగ్లాదేశ్ అతి కష్టం మీద ప్లేఆఫ్ బెర్త్‌ను దక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఫేవరెట్‌గా కనిపిస్తోంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఆస్ట్రేలియా సమతూకంగా ఉంది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్, డేవిడ్ వార్నర్‌లతో పాటు కెప్టెన్ మిచెల్ మార్ష్, మాక్స్‌వెల్, స్టోయినిస్, టిమ్ డేవిడ్, వేడ్ వంటి అగ్రశ్రేణి బ్యాటర్లు జట్టులో ఉన్నారు. వీరిలో ఏ ఇద్దరూ నిలదొక్కుకున్నా ప్రత్యర్థి జట్టు బౌలర్లకు కష్టాలు ఖాయం. బౌలింగ్‌లోనూ కంగారూలు బలంగా ఉన్నారు. కమిన్స్, స్టార్క్, ఆడమ్ జంపా, స్టోయినిస్, హాజిల్‌వుడ్‌లతో బౌలింగ్ చాలా బలంగా ఉంది. జంపా, కమిన్స్, హాజిల్‌వుడ్‌లు లీగ్ దశలో అద్భుత బౌలింగ్‌ను కనబరిచారు. ఈసారి కూడా వీరిపై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. బంగ్లాదేశ్‌లోనూ ప్రతిభావంతులైన



ఆటగాళ్లకు కొదవలేదు. తంజీద్ హసన్, లిటన్ దాస్, కెప్టెన్ షాంటానో, షకిబ్, తౌహిద్, మహ్మదుల్లాలతో బ్యాటింగ్ బలంగా ఉంది. అంతేగాక తస్కిన్ అహ్మన్, ముస్తఫిజుర్, తంజీమ్, షకిబ్ వంటి మ్యాచ్ విన్నర్ బౌలర్లు కూడా జట్టులో ఉన్నారు. దీంతో బంగ్లాను కూడా తక్కువ అంచనా వేయలేం.

# క్రికెటర్ షమీతో సానియా మీర్జా పెళ్లి..
## ఇమ్రాన్ మీర్జా ఏమన్నారంటే

న్యూఢిల్లీ: టెన్నిస్ స్టార్ సానియా మీర్జా ఇటీవల తన భర్త షోయెబ్ అక్తర్‌కు విడాకులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక భారత క్రికెటర్ మహమ్మద్ షమీ కూడా తన భార్యకు దూరంగా ఉంటున్నాడు.

ఈ నేపథ్యంలో.. సానియా, షమీ పెళ్లి చేసుకోబోతున్నట్లు వార్తలు వ్యాపించాయి. ఆన్‌లైన్‌లో ఆ పుకార్లు షికారు చేస్తున్నాయి. ఆ పెళ్లి వార్తలపై సానియా మీర్జా తండ్రి ఇమ్రాన్ మీర్జా స్పందించారు. అవన్నీ చెత్త వార్తలని, ఇప్పటి వరకు షమీని సానియా కలవలేదని ఇమ్రాన్ మీర్జా ఓ ఆంగ్ల మీడియాతో పేర్కొన్నారు. సానియా మీర్జా హజ్ యాత్రకు వెళ్లింది. ఇటీవలే ప్రొఫెషనల్ టెన్నిస్ నుంచి కూడా రిటైర్ అయిన ఆమె.. తన సోషల్ మీడియా పోస్టులో ఆసక్తికర అంశాన్ని తెలిపారు. తాను మారుతున్నట్లు చెప్పిన ఆమె.. ఏవైనా తప్పులు ఉంటే క్షమించాలని ఆమె దేవున్ని ప్రార్థించారు. తన ప్రార్థనలను అల్లా ఆలకిస్తాడని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. తాను అదృష్టవంతురాలిని అని, కృతజ్ఞతో ఉంటానని,



పవిత్ర యాత్ర చేపడుతున్న సందర్భంగా తనను గుర్తుంచుకోవాలని, ఒక మంచి మనిషిలా తాను తిరిగి వస్తానని ఆశిస్తున్నట్లు సానియా తన పోస్టులో తెలిపారు.

# బంగ్లాతో మ్యాచ్.. టీమిండియా ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్!?

టీ20 ప్రపంచ కప్-2024లో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. సూపర్-8 తొలి మ్యాచ్‌లో అఫ్ఘనిస్తాన్ చిత్తు చేసిన టీమిండియా ఇప్పుడు మరో కీలక పోరుకు సిద్ధమైంది.

సూపర్-8లో భాగంగా తమ రెండో మ్యాచ్‌లో అంటిగ్వా వేదికగా బంగ్లాదేశ్‌ను భారత్ ఢీకొట్టనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచి తమ సెమీస్ బెర్త్‌ను ఖరారు చేసుకోవాలని రోహిత్ సేన వ్యూహాలు రచిస్తుంటే.. బంగ్లాదేశ్ సైతం భారత్‌ను ఓడించి సెమీస్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలని భావిస్తోంది. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించే ఛాన్స్ ఉంది. శనివారం మ్యాచ్ జరిగే అంటిగ్వాలో ఉరుములు మెరుపులతో వర్షం కురిసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అక్యూ వెదర్.కామ్ ప్రకారం.. వర్షం పడటానికి 40 శాతం చాన్స్ ఉంది. శనివారం ఉదయం నుంచే తేలికపాటి జల్లులు కురిసే అవకాశముంది అక్యూ వెదర్ తెలిపింది. కాగా కరేబియన్ దీవుల



కాలమానం ప్రకారం భారత్-బంగ్లా మ్యాచ్ ఉదయం 10:30 గంటలకు ప్రారంభం కానుంది. ఒకవేళ మ్యాచ్ రద్దు అయితే ఇరు జట్లకు చెరోపాయింట్ లభిస్తోంది.

# భారత్ సూపర్.. అఫ్ఘానిస్థాన్‌పై ఘన విజయం

సూపర్-8లో టీమ్‌ఇండియా బోణీ

రాణించిన సూర్యకుమార్, పాండ్యా..బుమ్రా, అర్ష్‌దీప్‌సింగ్ విజృంభణ

ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్‌లో భారత్ వరుస విజయాల పరంపర దిగ్విజయంగా కొనసాగుతున్నది.

లీగ్ దశలో అమెరికాలో ఇరుగదీసిన టీమ్‌ఇండియా కరీబియన్ ఇలాఖాలో కదంతొక్కింది. అఫ్ఘానిస్థాన్‌తో సూపర్-8 పోరులో ఘన విజయంతో బోణీ కొట్టింది. సూర్యకుమార్‌యాదవ్, హార్దిక్ పాండ్యా బ్యాటింగ్‌తో భారీ స్కోరు అందుకున్న భారత్ బార్బడోస్‌లో అఫ్గన్‌ను మట్టికరిపించింది. బుమ్రా, అర్ష్‌దీప్‌సింగ్ విజృంభణతో అఫ్గన్‌ను 134 పరుగులకే పరిమితం చేస్తూ కప్ వేటలో మరో అడుగు ముందుకేసింది.

బ్రిడ్జ్‌టౌన్: తమ సుదీర్ఘ కలను సాకారం చేసుకోవాలన్న పట్టుదలతో ఉన్న భారత్ ఆ దిశగా అడుగులు ముందుకేస్తున్నది. గురువారం బార్బడోస్ వేదికగా జరిగిన సూపర్-8 తొలి మ్యాచ్‌లో అఫ్ఘానిస్థాన్‌పై 47 పరుగుల తేడాతో భారత్ విజయదుందుభి మోగించింది. లీగ్ దశ విజయ పరంపరను కొనసాగిస్తూ సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటింది.

మొదట సూర్యకుమార్‌యాదవ్(28 బంతుల్లో 53, 5ఫోర్లు, 3సిక్స్‌లు), హార్దిక్ పాండ్యా(24 బంతుల్లో 32, 3ఫోర్లు, 2సిక్స్‌లు) రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 181/8 స్కోరు చేసింది. ఫజుల్లా ఫారుఖి(3/33), రషీద్‌ఖాన్(3/26) మూడేసి వికెట్లు తీశారు. లక్ష్యఛేదనలో బుమ్రా(3/7), అర్ష్‌దీప్‌సింగ్(3/36) ధాటికి అఫ్గన్ 20 ఓవర్లలో 134 పరుగులకు ఆలౌటైంది. అజ్మతుల్లా ఒమర్జాయ్(26) టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. అర్ధసెంచరీతో జట్టుకు పోరాడే స్కోరు అందించిన సూర్యకుమార్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. తమ తదుపరి మ్యాచ్‌లో శనివారం బంగ్లాదేశ్‌తో భారత్ తలపడుతుంది.

అఫ్గన్ పేలవంగా:

భారత్ నిర్దేశించిన లక్ష్యఛేదనలో అఫ్గన్‌కు సరైన శుభారంభం దక్కలేదు. మ్యాచ్‌కు ముందు బీరాలు పలికిన ఓపెనర్ రహ్మనుల్లా గుర్బాజ్(11)ను బుమ్రా తొలి వికెట్‌గా సాగనంపి వికెట్ల వేటకు తెరతీశాడు. ఓవైపు బుమ్రా స్వింగ్‌కు తోడు స్పిన్నర్లు కుల్దీప్‌యాదవ్ (2/32), అక్షర్‌పటేల్ (1/15), జడేజా (1/20) విజృంభణతో అఫ్గన్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. మిడిలార్డర్‌లో అజ్మతుల్లా, నయిబ్ (17) నిలదొక్కుకునేందుకు ప్రయత్నించినా లాభం లేకపోయింది. హజ్రతుల్లా(2), జద్రాన్(8) ఘోరంగా విఫలమయ్యారు. ఆదిలో తడబడ్డ అర్ష్‌దీప్ ఆఖర్లో టెయిలెండర్ల వికెట్లు తీసి విజయంలో కీలకమయ్యాడు.



పడుతూ లేస్తూ:

తొలుత టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్ ఎంచుకుంది. తాను ఎదుర్కొన్న ఐదో బంతికి బౌండరీతో పరుగుల ఖాతా తెరిచిన రోహిత్(8) ఎక్కువ సేపు క్రీజులో నిలదొక్కుకోలేకపోయాడు. ఫస్ట్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన పంత్(20)..కోహ్లీ(24)కి జతకలిశాడు. వీరిద్దరు మరో వికెట్ కోల్పోకుండా సమయోచితంగా వ్యవహరిస్తూ స్కోరుబోర్డును ముందుకు నడిపించారు. నబీ వేసిన ఆరో ఓవర్‌లో పంత్ హ్యాట్రిక్ ఫోర్లతో అదరగొట్టాడు. దీంతో పవర్ ప్లే ముగిసే సరికి భారత్ వికెట్ నష్టానికి 47 పరుగులు చేసింది. రషీద్ బౌలింగ్‌లో భారత్ 90 పరుగులకే నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది.

సూర్య, పాండ్యా ధనాధన్:

ఇబ్బందుల్లో ఉన్న టీమ్‌ఇండియా ఇన్నింగ్స్‌ను సూర్యకుమార్, హార్దిక్ పాండ్యా గాడిలో పడేశారు. సూర్య తనదైన శైలిలో బౌండరీలు బాదుతూ స్కోరుబోర్డును పరిగెత్తించడంతో భారత్ 13వ ఓవర్లో 100 పరుగుల మార్క్ అందుకుంది.సూర్యకు పోటీగా పాండ్యా కూడా బ్యాటు ఝులిపించడంతో పరుగుల రాక సులువైంది. ఫోర్‌తో అర్ధసెంచరీ అందుకున్న సూర్య మరుసటి బంతికే ఔట్ కావడంతో ఐదో వికెట్‌కు 60 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. వీరి బ్యాటింగ్‌తో భారత్ పోరాడే స్కోరు అందుకుంది.

సంక్షిప్త స్కోర్లు:

భారత్: 20 ఓవర్లలో 181/8(సూర్యకుమార్ 53, హార్దిక్ 32, రషీద్ 3/26, ఫారుఖి 3/33), అఫ్ఘానిస్థాన్: 20 ఓవర్లలో 134 ఆలౌట్(అజ్మతుల్లా 26, నజీబుల్లా 19, బుమ్రా 3/7, అర్ష్‌దీప్‌సింగ్ 3/36)

# క్రికెట్ పిచ్‌పై 'యోగా'.. పంత్ విన్యాసాలు చూశారా..?

భారత యువ వికెట్ కీపర్ రిషభ్ పంత్ టీ20 వరల్డ్ కప్‌లో దుమ్మురేపుతున్నాడు. ఆకలిగొన్న పులిలా అటాకింగ్ గేమ్‌తో స్కోర్ బోర్డును పరుగులు పెట్టిస్తున్నాడు.

మూడో స్థానంలో మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడుతున్న పంత్ టీమిండియాకు కొండంత భరోసానిస్తున్నాడు. అయితే.. క్రికెట్ పిచ్‌పై పంత్ విన్యాసాలను ఐపీఎల్ ఫ్రాంచైజీ లక్నో సూపర్ జెయింట్స్ తాజాగా యోగాసనాలతో పోల్చుతూ ఓ పోస్ట్ పెట్టింది. ఇంకేముంది క్షణాల్లో ఆ పోస్ట్ వైరల్ అయింది.

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా లక్నో ఫ్రాంచైజీ ఎక్స్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టింది. అందులో పంత్ వరల్డ్ కప్ ఇన్నింగ్స్‌లకు సంబంధించిన పలు ఫొటోలను షేర్ చేసింది. దానికి 'మన ఫేవరెట్ యోగా పోజ్.. పంతాసనా' అని క్యాప్షన్ రాసింది. ఆ ఫొటోలు చూసిన వాళ్లంతా.. దంచికొట్టే క్రమంలో పంత్

బ్యాలెన్స్ తప్పి కిందపడడం, ఒంటికాలిపై, మోకాలుపై కూర్చొని బౌండరీలు బాదడం భలేగుందని అనుకుంటున్నారు.

'నేనున్నాగా' అంటూ

ఐపీఎల్ 14వ సీజన్‌తో పునరాగమనం చేసిన పంత్ ధనాధన్



బ్యాటింగ్‌తో టీ20 వరల్డ్ కప్ స్క్వాడ్‌లోకి వచ్చాడు. సంజూ శాంసన్(%ఝఅయబ ఝఎంశీఅ%) నుంచి పోటీ ఎదురైనా సరే కోచ్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఈ లెఫ్ట్ హ్యాండర్ నిలబెట్టుకున్నాడు. అమెరికాపై, పాకిస్థాన్‌పై టాపార్డర్ తడబడినా 'నేనున్నాగా' అంటూ పంత్ వీరవిహారం చేశాడు. ఇక సూపర్ 8లో అఫ్గనిస్థాన్‌పై కూడా అతడు తనమార్క్ షాట్లతో అలరించాడు. మొత్తంగా వరల్డ్ కప్‌లో పంత్ 4 ఇన్నింగ్స్‌ల్లో 116 రన్స్ స్కోర్ చేశాడు. అంతేకాదు కీపర్‌గానూ అద్భుతంగా రాణిస్తు జట్టులో స్థానాన్ని పదిలం చేసుకున్నాడు.

# సూర్య, బుమ్రా టాప్ షో.. అఫ్గనిస్థాన్‌పై భారత్ ఘన విజయం

పొట్టి వరల్డ్ కప్‌లో లీగ్ దశను అజేయంగా ముగించిన భారత్ సూపర్ 8ను ఘనంగా ఆరంభించింది. గురువారం కరీబియన్ గడ్డపై అఫ్గనిస్థాన్‌పై జయభేరి మోగించింది. కెన్సింగ్‌టన్ ఓవల్‌లో కదనోత్సాహంతో కనిపించిన రోహిత్ సేన కాబూలీ టీమ్‌పై 47 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత సూర్యకుమార్ యాదవ్(53) విధ్వంసానికి హార్దిక్ పాండ్యా(32) మెరుపులు తోడవ్వగా.. ప్రత్యర్థికి భారత జట్టు భారీ లక్ష్యాన్నినిర్దేశించింది. ఆ తర్వాత ఇన్నింగ్స్ మొదలెట్టిన అఫ్గనిస్థాన్ ఆది నుంచి తడబడింది. స్పీడ్‌స్టర్ జస్ప్రీత్ బుమ్రా(3/7) సూపర్ స్పెల్‌తో టీమిండియాను గెలుపు వాకిట నిలిపాడు. కుర్రాడు అర్ష్‌దీప్ సింగ్(3/36) సైతం ఓ చేయి వేయడంతో భారత్ మెగా టోర్నీ రెండో దశలోనూ తమ ఆటకు తిరుగులేదని నిరూపించింది. తొమ్మిదో సీజన్‌లో జోరుమీదున్న టీమిండియా సూపర్ 8 లోనూ గర్జించింది. మిస్టర్ 360 సూర్య(53) మెరుపులతో భారీ స్కోర్ చేసినా భారత్.. ఆ తర్వాత యార్కర్ కింగ్ బుమ్రా(), అర్ష్‌దీప్ సింగ్()ల విజృంభనతో అఫ్గనిస్థాన్‌ను చిత్తు చేసింది. రోహిత్ సేన దెబ్బకు లీగ్ దశను ఓటమితో ముగించిన అఫ్గన్ సూపర్8లోనూ అదే బాటలో నడిచింది. 182 పరుగుల ఛేదనలో ఇన్నింగ్స్‌ను ధాటిగా ఆరంభించింది. అయితే.. బౌండరీలతో చెలరేగాలనుకున్న రహ్మానుల్లా గుర్బాజ్(11)ను బుమ్రా వెనక్కి పంపి బ్రేకిచ్చాడు. ఆ తర్వాత అక్షర్ పటేల్ ఓవర్లో .. ఇబ్రహీం జద్రాన్(8). రోహిత్‌కు తేలికైన క్యాచ్ ఇచ్చాడు.

మళ్లీ బంతి అందుకున్న బుమ్రా హజ్మతుల్లా జజాయ్(2)ను వెనక్కి పంపాడు. అంతే.. అఫ్గన్ జట్టు పవర్ ప్లేను 35-3తో ముగించింది. ప్రస్తుతం ఆల్‌రౌండర్లు అజ్మతుల్లా ఒమర్‌జాయ్(26, గుల్బదిన్ నయూబ్(7)లు కాసేపు ప్రతిఘటించారు. అయితే.. 44 రన్స్ జోడించిన ఈ జంటను కుల్దీప్ విడదీశాడు. దాంతో, 67 వద్ద అఫ్గన్ నాలుగో వికెట్ పడింది. ఆ తర్వాతి ఓవర్లోనే జడేజా ఒమర్‌జాయ్‌ను పెవిలియన్ పంపి అఫ్గన్ ఓటమిని ఖాయం చేశాడు. చివర్లో.. నజీబుల్లా జద్రాన్() కాసేపు పోరాడాడు. ఆ తర్వాత అర్ష్‌దీప్ సింగ్ ధాటికి వచ్చినవాళ్లు వచ్చినట్టు పెవిలియన్‌కు క్యూ కట్టారు.

# అనిల్‌కు నాలుగు పతకాలు

సిటీ: రాచకొండ కమిషనరేట్ పరిధి భువనగరి జోన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న అంబోజు అనిల్‌కుమార్ పాన్‌ఇండియా నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో నాలుగు పతకాలతో మెరిశాడు. ఈ ఏడాది ఫిబ్రవరి 22 నుంచి 25 వరకు థాయ్‌లాండ్‌లో జరిగిన 28వ ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ టోర్నీ 45 ఏండ్ల వయసు విభాగంలో నాలుగు పతకాలు( స్వర్ణం, మూడు కాంస్యాలు) సాధించాడు. 4%శ%400 మీటర్ల పరుగు పందెంలో పసిడి కొల్లగొట్టాడు. గురువారం కమిషనరేట్ కార్యాలయంలో రాచకొండ సీపీ తరుణ్‌జోషి.. అనిల్‌కుమార్‌ను అభినందించారు. సెప్టెంబర్‌లో అస్ట్రేలియాలో జరుగనున్న అంతర్జాతీయ టోర్నీలో విజయాలు సాధించి పోలీస్‌శాఖ ప్రతిష్ఠ పెంచాలని సీపీ ఆకాంక్షించారు.



Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**